TIMES OF VARTHA (22-03-24)f_times of varha main (13-2).qxd 3/22/2024 5:52 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శుక్రవారం, 22 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 257 | పేజీలు 07 | వెల : 6/-


# కేజ్రీవాల్ అరెస్ట్



- ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ అదుపులోకి..
- ఢిల్లీ అంతటా నిషేధాజ్ఞలు
- ఆప్ నేతల నిరసనలు.. పారా మిలటరీ మధ్య ఉద్రిక్తత
- అరెస్టు నుంచి విముక్తి చేయలేమన్న ఢిల్లీ హైకోర్టు.. మారిన సీను
- అరెస్టును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టు తలుపుతట్టిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ :** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అరెస్టు చేసింది. ఆయనను అదుపులోకి తీసుకున్న ఈడీ అధికారులు తన నివాసం నుంచి ఈడీ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా ఆప్ కార్యకర్తలు అడ్డుకోబోగా.. పోలీసులు వారిని చెదరగొట్టారు. గురువారం ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్‌కు అరెస్ట్ నుంచి మినహాయింపు నిరాకరించిన కొద్ది సేపటికే సెర్చ్ వారెంట్‌తో ఢిల్లీలోని కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్న 12 మంది ఈడీ అధికారుల బృందం సోదాలు ప్రారంభించింది. విచారణ అనంతరం ఆయనను అదుపులోకి తీసుకుంది. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తారనే ప్రచారం మొదటి నుంచీ జరిగింది. అందరూ అనుకున్నట్టుగానే ఆయన్ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అంతకంటే ముందు.. శాంతిభద్రత ల సమస్య తలెత్తకుండా ఉండేందుకు కేజ్రీవాల్ ఇంటి వద్ద, ఈడీ కార్యాలయం వద్ద కేంద్ర భద్రతా బలగాలను భారీగా మోహరించారు. ఆప్ నేతలు, కార్యకర్తలు కేజ్రీవాల్ ఇంటి వద్దకు వచ్చినా.. వారందరినీ భద్రతా సిబ్బంది నిలువరించింది. లిక్కర్ స్కాం మనీలాండరింగ్ వ్యవహారంలో తొమ్మిది సార్లు విచారణకు రావాలని పిలిచినా హాజరయ్యేందుకు కేజ్రీవాల్ నిరాకరించారు. మరోవైపు తనపై బలవంతపు చర్యలు తీసుకోకుండా దర్యాప్తు సంస్థలకు ఆదేశాలివ్వాలని ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో ఈడీ అరెస్టు చేసింది.

## సుప్రీంకోర్టులో పిటిషన్

ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆయన తరపు న్యాయవాదులు అత్యవసర విచారణను కోరుతూ.. సుప్రీంకోర్టు రిజిస్ట్రీని అభ్యర్థించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ పిటిషన్‌లో పేర్కొన్నారు.

## ఆప్ కార్యకర్తల ఆందోళన

మరోవైపు, ఈడీ వైఖరిని నిరసిస్తూ కేజ్రీవాల్ ఇంటి వద్ద ఆప్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ పరిణామాలతో సీఎం ఇంటివద్ద భారీగా పోలీసులు మోహరించడంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడాన్ని ఆప్ నేతలు ముక్తకంఠంతో ఖండించారు.

## ఆయనే సీఎం..జైలు నుంచే పరిపాలన

కేజ్రీవాల్ అరెస్టయినప్పటికీ ఆయనే సీఎంగా కొనసాగుతారని, జైలు నుంచే పరిపాలన చేస్తారని ఢిల్లీ మంత్రి అతిషీ స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ అరెస్టు పెద్ద కుట్రేనని ఎంపీ రాఘవ్ చద్దా అన్నారు. 'అరవింద్ కేజ్రీవాల్ అంటే ప్రజలకు ప్రేమ, అభిమానం. ఏదో సాకు చూపి, కారణాలు చూపి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయొచ్చు.. కానీ ఆయన ఆలోచనలను అరెస్ట్ చేయలేరు. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తే వీధికో కేజ్రీవాల్ పుట్టుకొస్తారు. సోదాల పేరుతో ఈడీ అధికారులు కేజ్రీవాల్ ఫోన్ తీసుకున్నారు. ఆయన సెక్రెటరీ మొబైల్ కూడా తీసుకున్నారు. ఈ అరెస్ట్‌తో బీజేపీ పన్నాగం బయటపడింది. అని ఆప్ నేతలు సౌరభ్ భరద్వాజ్, అతిషి అన్నారు. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడంపై

మిగతా 7లో..

# ధరణిపై త్వరలో శ్వేతపత్రం



- రెండు రోజుల్లో ఐదెకరాల వరకు రైతుబంధు జమ
- ధరణి అక్రమాలను ఆధారాలతో సహా బయటపెడుతాం
- ధరణితోపాటు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తాం
- సీఎం పదవిపై ఆశ లేదు
- రెవెన్యూ మంత్రి పొంగులేటి

7లో..

# దేశ గౌరవం పెరగాలంటే ప్రధాని మోడీ మళ్లీ గెలవాలి

- ఆయనతోనే భారత్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ప్రపంచస్థాయిలో భారత్ గౌరవం మరింత పెరగాలంటే ప్రధానిగా మోడీ మళ్లీ గెలవాలని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. గత 10 సంవత్సరాల్లో మోడీ పాలనతోనే దేశానికి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు వచ్చిందన్నారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంతో చైనా ఉత్పత్తులకు చెక్ పడిందని, ఇప్పుడు ఆ దేశం పాకిస్తాన్ తో కలిసి బిజెపి గెలవకుండా కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. అంతర్జాతీయ స్థాయిలో

మిగతా 7లో..

# ప్రచారానికి నిధుల్లేవ్

- కాంగ్రెస్‌ను ఆర్థికంగా దెబ్బతీసిన మోడీ
- మా బ్యాంకు ఖాతాల స్తంభన క్రిమినల్ చర్య
- ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం : రాహుల్ ఫైర్



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా దెబ్బ తీస్తున్నారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ గురువారం ఆరోపించారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశం లభించేందుకు వీలుగా కాంగ్రెస్ పార్టీకి తన బ్యాంకు ఖాతాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆమె డిమాండు చేశారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మరో అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్న విలేకరుల సమావేశంలో మ బ్యాంకు

మిగతా 7లో..

# హోలీలోగా అభ్యర్థుల ప్రకటన



మిగతా 8లో..

- పార్టీ కోసం కష్టపడే వారికి ప్రభుత్వంలో చోటు కల్పిస్తాం
- పార్టీకి బలమైన నాయకత్వం ఉంది.. సమన్వయంతో పని చేయండి
- వందరోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టాం
- మల్కాజిగిరి పార్లమెంట్ నేతల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

హోలీ పండుగలోగా అధిష్ఠానం అభ్యర్థులను ప్రకటిస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నా బలం, నా బలగం మీరే అని, ఎట్టి పరిస్థితుల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే పిసిసి అధ్యక్షుడు, సిఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజిగిరి అని, మల్కాజిగిరి గెలుపు తెలంగాణ రాష్ట్రానికి సిఎం స్థాయికి ఎదిగేలా చేసిందని ఆయన తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ గెలుపు అభ్యర్థిది కాదని, ముఖ్యమంత్రిదని ఆయన సూచించారు. మ ల్కాజిగిరి పార్లమెంట్ నేతలు, కార్యకర్తలపై సి ఎం రేవంత్ రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ నేతలతో సిఎం సమీక్ష నిర్వహించారు. మాల్గాజిగిరి నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను నేతలకు రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పతనం 2019లో జరిగిన మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల నుంచే మొదలైందని, తాను సిఎం కుర్చీలో కూర్చోవడానికి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలే కారణమని ఆయన ప్రశంసించారు. నాడు కొందరు నాయకులు అమ్ముడుపోయినా కార్యకర్తలు భుజాలపై జెండా మోసి తనను ఎంపిగా గెలిపించారని ఆయన గుర్తుచేశారు. 2,964 బూత్‌ల్లోని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేశారన్నారు.

## వందరోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టాం

వందరోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసుకుంటున్నామన్నారు. మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని

మిగతా 7లో..

# ఐదుగురితో కాంగ్రెస్ రెండో జాబితా

- మల్లు రవి మినహా నలుగురు కొత్తగా పార్టీలో చేరిన నేతలే
- దానం, గడ్డం వంశీకృష్ణ, మల్లు రవి, సునీతా మహేందర్‌రెడ్డి, గడ్డం రంజిత్‌రెడ్డికి గ్రీన్‌సిగ్నల్
- మొత్తం 9 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి పోటీ చేసే మరో ఐదుగురు అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ, మల్కాజిగిరి నుంచి సునీతా మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, చేవెళ్ల నుంచి గడ్డం రంజిత్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవి బరిలో ఉంటారని తెలిపింది. మంగళవారం ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) భేటీలో ఆమోదించిన జాబితాను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ గురువారం రాత్రి విడుదల చేశారు. తాజాగా ప్రకటించిన ఐదుగురిలో మల్లు రవి మినహా మిగతా నలుగురు కొత్తగా కాంగ్రెస్‌లో చేరినవారే కావడం గమనార్హం. బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ ఇంకా ఆ పార్టీకి రాజీనామా కూడా చేయలేదు. గడ్డం వంశీకృష్ణ తండ్రి గడ్డం వివేకానంద బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఉండి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇక సిట్టింగ్ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, సునీతా మహేందర్ రెడ్డి కూడా ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. రెండో జాబితాలో ఇద్దరు రెడ్డి సామాజిక వర్గం నేతలకు, ఒక బీసీకి, ఇద్దరు ఎస్సీలకు అవకాశం కల్పించింది. తొలి జాబితాతో కలిపి మొత్తం నలుగురు రెడ్డి, ఇద్దరు బీసీ, ఒక ఎస్టీ, ఇద్దరు ఎస్సీ నేతలకు కాంగ్రెస్ చాన్స్ ఇచ్చినట్టయింది.



## తొలి జాబితాలో నలుగురి ప్రకటన

కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, హైదరాబాద్ స్థానాలపై ఏకాభిప్రాయం ఉన్నప్పటికీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ)లో చర్చ జరగలేదు. ఇక భువనగిరి, ఖమ్మం, మెదక్ స్థానాల విషయంలో ఇంకా ఏకాభిప్రాయం రాలేదు. మరోవైపు ఆదిలాబాద్ ఖరారైందనుకున్నా, చివరకు అక్కడ అభ్యర్థిని మార్చాలని భావించారు. దీంతో ఆయా స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన మరో సీఈసీ భేటీకి వాయిదా పడింది. దీంతో ఈ నెల 25 (హోలీ) తర్వాతే వీటిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మొత్తం మీద ఇప్పటివరకు 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, మరో 8 సీట్లు పెండింగ్‌లో ఉన్నాయి. తొలి జాబితాలో నలుగురు అభ్యర్థులు.. వంశీచంద్ రెడ్డి (మహబూబ్‌నగర్), బలరాం నాయక్ (మహబూబాబాద్), రఘువీర్ రెడ్డి (నల్లగొండ), సురేష్ షెట్కార్ (జహీరాబాద్) పేర్లను ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఖమ్మంపై మున్షీ భేటీ

గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న ఖమ్మం టికెట్‌కు డిమాండ్ కూడా ఎక్కువగానే ఉంది. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రుల కుటుంబ సభ్యులు ఈ టికెట్‌ను ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ గురువారం ఆ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (మధిర), మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి (పాలేరు), తుమ్మల నాగేశ్వరరావు (ఖమ్మం), మట్టా రాగమయి (సత్తుపల్లి), రాందాస్ నాయక్ (వైరా), జారె ఆదినారాయణ

మిగతా 6లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 22-03-2024



## అకౌంటెంట్లు రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రంలో గల కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాల్లో జిల్లాలోని కెజిబివి అకౌంటెంట్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భముగా అకౌంటెంట్లు, పాఠశాలలో రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గ ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గా ప్రసాద్. సెక్టోరియల్ అధికారి (జిఇసిఓ) వనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు ఏవిధంగా సిద్ధం చేస్తున్నారని విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా ఎడల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటూ విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలలోని రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని బిల్లుల విషయంలోను మెలు కువల గురించి అకౌంటెంట్లకు సూచించారు.కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ డైరెక్టర్ పదవికి పోచారం భాస్కర్ రెడ్డి రాజీనామా

### కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ కమిషనర్ కు రాజీనామా లేఖ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ పదవి పై గురువారం అవిశ్వాస తీర్మానం ఉండడంతో చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి బుధవారమే తన చైర్మన్ పదవికి, డైరెక్టర్ పదవికి, రాజీనామా చేస్తున్నట్టు రాజీనామా లేఖను కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ కమిషనర్ కు లేక పంపారు. డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పంపిన లేఖను కమిషనర్ ఆమోదించినట్లు సమాచారం. గురువారం జరగాల్సిన అవిశ్వాస తీర్మానం లేకుండానే వేల్పూర్ సొసైటీ చైర్మన్ రమేష్ రెడ్డికి పదవి దక్కి అవకాశాలు కనిపిస్తున్నాయి.

## శుభకార్యానికి వచ్చిన వ్యక్తి అదృశ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నాందేడ్ జిల్లా కేంద్రానికి చెందిన వేణుగోపాల్ చెరుకుల బసయ్య 51సంవత్సరాల వ్యక్తి నిజామాబాద్ జిల్లా ఖానాపూర్ గ్రామంలోని బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యంలో ఈనెల19న పాల్గొన్నాడు.అదే రోజు సాయంత్రం ఇంటికి తిరుగు ప్రయాణం అవుతానని బంధువులతో చెప్పి బయలుదేరిన వ్యక్తి రెండు రోజులైనా నాందేడ్ లోని తన ఇంటికి చేరుకోకపోవడంతో అవ్యక్తి కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం ప్రయత్నాలు చేశారు. జాడ కనిపించక పోవడంతో అదృశ్యం అయ్యాడని భావించి నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు.వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభిస్తామని పోలీసులు తెలిపారు

## పార్టీ కంటే పదవి గొప్పది కాదు పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



పదవులు శాశ్వతం కాదని, పదవులు వస్తుంటాయి, పోతుంటాయని పార్టీ కంటే పదవులు గొప్పవి కావని మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి గురువారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవుల కోసం పార్టీలు మారడం అనైతికమని డిజిసిబి చైర్మన్గా విజయవంతం చేయడంలో సహకరిం చిన డైరెక్టర్లకు, సొసైటీ చైర్మన్ లకు, అధికారులకు, ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ధర్మోరా, మాందాపూర్ గ్రామంలో పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండలములోని ధర్మోరా, మాందాపూర్ గ్రామంలో పశువైద్య పశు సంవర్ధకాశాఖ ఆధ్వర్యములో, బుధవారం మండల పశువైద్యాదికారులు డాక్టర్ కిరణ్ పాండే, మరియు డాక్టర్ ఉమామ సహెర్, 493 పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు వేశారు. వీరు వారి సిబ్బందితో కలిసి పాడి రైతుల దగ్గరకు వెల్లి, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలు, వినియోగం చరసుకోవాలని, పశువులు ఈ వ్యాధిబారినపడితే పాడి రైతులకు కలిగే నష్టం గురించి వివరించారు.గ్రామాలలో ప్రతి పాడిరైతు పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు వేయించుకునేవిధంగా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమములో, పశువైద్యడాక్టర్లతో పాటు సిబ్బంది గంగజమున వి ఎల్ ఓ, అహ్మద్ పాషా,సుదీర్ గోపాలమిత్ర,జైల్ సింగ్,శ్రీను, గంగాధర్, లక్ష్మి, పుష్ప, మరియు పాడిరైతులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచర్.. ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

- నాలుగు తులాల బంగారం పుస్తెల తాడు.. 26 ద్విచక్ర వాహనాల సీజ్
- ఇద్దరు దొంగలను జ్యుడీషియల్ రిమాండుకు తరలింపు



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

సులువుగా డబ్బులు సంపాదించాలన్న ఆశతో యువత ఒంటరి మహిళలను రుద్ద మహిళలను ఎంచుకొని వారి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను, వివిధ ప్రాంతాల్లో పార్కింగ్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగలించుకునే దొంగలను భువనగిరి రాచకొండ పోలీసులు అరెస్టు చేసి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపినట్లు భువనగిరి రాచకొండ ఏరియా డీసీపీ రాజేష్ చంద్ర వివరించారు. గురువారం బీబీనగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. భువనగిరి మండలం నవాత్పల్లి గ్రామానికి చెందిన ఎల్లమ్మల మధు ఇంటర్ వరకు విద్య అభ్యసించి చదువును మానేసి ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు భువనగిరి డిసిపి తెలిపారు. అతను కొనుగోలు చేసిన ట్రాక్టర్ డబ్బులు చెల్లించలేక సులువుగా డబ్బులు సంపాదించాలన్న అలోచనలో చాకచక్యంగా గత నెల 13న భస్వా పురం గ్రామ శివారులో ఒంటరిగా వెళుతున్న పులి చంద్రకళ మెడ నుండి నాలుగు తులాల బంగారపు పుస్తెలతాడును అపహరించుకొని పోయినట్లు భువనగిరి డిసిపి తెలిపారు. అపరిచిన 2 లక్షల రూపాయల విలువచేసే బంగారు పుస్తెలతాడును భువనగిరి ముత్తు ముత్తుస్ ఫైనాన్స్ లో దొంగ కుదవ పెట్టినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు చంద్రకళ ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ ఎస్సై శివ నాగ ప్రసాద్ కేసు నమోదు చేసుకొని రూరల్ సీఐ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక టీమును నియమించి యుద్ధ ప్రాతిపదికన దొంగను అదుపులో తీసుకున్నందుకు చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం ఎల్లంల మధు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూఅనుమానాస్పద స్థితిలో తారసిల్లిన్నట్లు గమనించి, అతన్ని అదుపులో తీసుకొని విచారించగా ఎల్లంల మధు చంద్రకళ మెడ నుండి బంగారు గొలుసు అపహరించి నాట్లు తమ విచారణలో అంగీకరించినట్లు భువనగిరి డిసిపి తెలిపారు. నిందితుడు ముత్తూట్ ఫైనాన్స్ లో కుదవపెట్టిన నాలుగు తులాల బంగారం పుస్తెలతాడును స్వాధీనపరచుకొని నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు డిసిపి సతీష్ చంద్ర తెలిపారు.

### జల్సాల కోసం 26 ద్విచక్ర వాహనాలను దొంగలించిన దొంగ అరెస్ట్

జులైగా తిరగడం, జలసాలకు అలవాటుపడ్డ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన భాను చందర్ అనే యువకుడ్ని. బిబినగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల లోకి వెళ్లితే.. భానుచందర్ అనే యువకుడు వివిధ ప్రాంతాలలో పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను ఎంచుకొని డూప్లికేట్ తాళం చెవులతో స్టార్ట్ చేసి అపహరించుకొని పోయి తక్కువ ధరకు విక్రయించేవాడని పోలీసులు తెలిపారు, విక్రయించిన దొంగ బండ్ల డబ్బులతో జల్సాలకు ఖర్చుపెట్టివాడని రాచకొండ భువనగిరి డిసిపి తెలిపారు. బీబీనగర్ జాతీయ రహదారిపై నెంబర్ లేని ద్విచక్ర వాహనంపై అనుమానాస్పద స్థితిలో ప్రయాణిస్తున్న అతని బీబీనగర్ పోలీసులు అదుపులో తీసుకొని విచారించగా బీబీనగర్, భువనగిరి తదితర ప్రాంతాలలో పార్కింగ్ చేసిన 26 ద్విచక్ర వాహనాలను అపహరించి తక్కువ ధరలకు వివిధ ప్రాంతాలలో విక్రయించినట్లు బాలచందర్ ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. అతని నుండి మొబైల్ ఫోన్తో పాటు వివిధ ప్రాంతాల్లో నెంబర్ ప్లేట్ తీసేసి విక్రయించిన 26 వాహనాలను స్వాధీనపరచుకున్నట్లు భువనగిరి రాచకొండ డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు. ఈ మేరకు అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపినట్టు డిసిపి వివరించారు. గ్రామాలలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తుల కదలికలను గ్రామ వాలంటీర్ గమనించాలని డిసిపి రాజేష్ చంద్ర కోరారు. నేరాల నిరోధానికి ప్రధాన కూడళ్లలో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని వివరిచ్చారు. గ్రామాలలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించాలని ఆయన ప్రజలతో పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం గ్రామ పోలీస్ వాలంటీర్ల సహాయంతో నేరాల నిరోధానికి కృషి చేస్తున్నామని భువనగిరి డిసిపి తెలిపారు. ఈ సమావేశంలో భువనగిరి ఏసిపి ఈ రవికిరణ్ రెడ్డి, భువనగిరి రూరల్ సీఐ ఎం ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఎస్సై టి శివ నాగ ప్రసాద్, బీబీనగర్ ఎస్సై, స్టేషన్ సిబ్బంది. నేర పరిశోధనలో పాల్గొన్న నరేందర్, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గర్భిణీలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





'పోషన్ పక్వాడా' పథకంలో భాగంగా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల కేంద్రంలోని 4వ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. పోషకాహార లోపం వల్ల గర్భవతులకు, బాలింతలకు కలిగే నష్టాలపై ఐసీడీఎస్ సీడీపీఓ జానకమ్మ అవగాహన కల్పించారు. ఈనెల 9వ తేదీన మొదలై 23వ తేదీ వరకు కొనసాగనున్న పోషణ పక్వాడా అభియాన్ పథకంలో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలో గురువారం సామూహిక శ్రీమంతాలు,చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు గర్భిణీ మహిళలకు నూతన వస్త్రాలను, పండ్లను బహూకరించారు.ఈ కార్యక్రమానికి ఐసీడీస్ సీడీపీఓ జానకమ్మ హాజరై గర్భిణులకు, బాలింతలకు సరైన సమతుల్య పోషక ఆహారం తీసుకోకపోవడం పట్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.మార్చి 9వ తేదీన ప్రారంభమైన పోషణ పక్షోత్సవాల్లో భాగంగా 15రోజుల పాటు కొనసాగే వివిధ కార్యక్రమాలలో ప్రతి గ్రామాలోని ఇంటింటికి వెళ్లి పోషకాహార లోపం వల్ల కలిగే నష్టాలపై మహిళలకు అవగాహన కల్పించి వారిని చైతన్యపరచడమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. గర్భిణీ మహిళల్లో, బాలింతల్లో ఐరన్ మరియు కాల్షియమ్ లోపాల వల్ల కలిగే అనర్థాలు, ఆకుకూరల ప్రాముఖ్యత మరియు సమతుల్య పోషక ఆహారం తీసుకోవడంతో కలిగే లాభాలపై వారికి అవగాహన కల్పించారు.అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గర్భిణీ మహిళలు చిన్నారులు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ విజయరాణి, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, తులసి, గంగమణి, సుజాత, నాగమణి,రాజేశ్వరి, ఏఎన్ఎం గంగామణి, ఆయా,గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ లో ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో గురువారం ఎల్లారెడ్డి నుండి నిజాంబాద్ వెళుతున్న నిజాంబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో గాంధారి మండలంలోని గండిపేట్ తాండ గ్రామానికి చెందిన రమావత్ చందర్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేసెంట్లకు పండ్ల పంపిణి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్ వాడ ఏరియా ప్రభుత్వహాస్పిటల్ లో బరంగేడ్గి గ్రామానికి చెందిన బాబాసాహెబ్ అంబేద్కర్ యూత్ సభ్యులు, నీరడి బాలకృష్ణ తన జన్మదిన సందర్భంగ గురువారం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుకుంటున్న వ్యక్తులకు, ఆసుపత్రి సిబ్బందికి పండ్లు, బిస్కెట్లుబ్రెడ్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బందితో పాటుఅంబేద్కర్ యూత్ సభ్యులు నీరడి గంగాధర్, మచ్కురి రాజు, నీరడి రామకృష్ణ,సందుల రాజు, మచ్కురి వివేక్,తదితరులు, పాల్గొన్నారు.

## అవినీతి బయటపడుతుందని తెలిసి చైర్మన్ రాజీనామా డ్రామా

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నా సుర్లాబాద్ మండలంలోని మైలారం సహకార సంఘంలో సొసైటీ చైర్మన్ తాను చేసిన అవినీతి బయటపడుతుందని తెలిసి, సహకార సంఘంలో ఆడిట్ జరుగుతున్న సమయంలో రాజీనామా చేయడం ఎంతవరకు సమంజసం అని సొసైటీ డైరెక్టర్లు తెలిపారు. పాలకవర్గ సమావేశంలో డైరెక్టర్లు పరిశీలించగా ఎరువులకు సంబంధించిన ఆరు లక్షల రూపాయలు అవినీతికి పాల్పడినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మహేందర్ గౌడ్, బాలచంద్రారెడ్డి, ధర్మయ్య యాదవ్, పాలకవర్గం ప్రతినిధులు ,తదితరులు, పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు.. తహసిల్దార్ ఎస్.లత

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని బీర్కూర్, బరంగ్ ఏడి గీ, కిష్టాపూర్, దామరంచ, గ్రామ శివారులో గల మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని బీర్కూర్ తహసిల్దార్ ఎస్ లత గురువారం ఒక ప్రకటన పేర్కొన్నారు. మండలంలోని కిష్టాపూర్ గ్రామ శివారులోని మంజీర నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను రెవెన్యూ సిబ్బంది పట్టుకున్నారని ఆమె తెలిపారు. మండలంలోని ఈ నాలుగు గ్రామాలలో అక్రమ ఇసుక రవాణా జరిగినట్లు ఎవరికి తెలిసిన రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఆమె సూచించారు .

## ప్రధాన రోడ్డుపై భారీ గుంత పడితే ప్రాణాలు పైకి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదురుగా బోర్లం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రవేశద్వారం వద్ద రోడ్డుపై భారీ గుంత ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు చోద్యం చూస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని గుతేదారులపై ఎటువంటి చర్యలు చేపడతారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులు, సకాలంలో స్పందించి ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను తక్షణమే పూడ్చివేసి, వాహనదారులకు ప్రమాదాల వారి నుండి రక్షించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

## ఉత్తునూర్ బిజెపి అధ్యక్షునిగా కయ్యల రవి

టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్



సదాశివనగర్ మండలం ఉత్తూనూరు గ్రామ బిజెపి అధ్యక్షునిగా కయ్యల రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జివాజీ గారి విద్యాసాగర్, యూత్ ప్రెసిడెంట్గా గుడిసె శివ, వైస్ ప్రెసిడెంట్గా అరిగేసాగర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కయ్యల రవి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం లక్ష్యంగా నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. దేశంలో ప్రధాన మంత్రి మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసి సేవలందించిన పార్టీ గుర్తించి ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
22-03-2024


# బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్

**డిసిసిబి ఇన్చార్జి చైర్మన్‌గా కుంట రమేష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ**

**పంతం నెగ్గించుకున్న రమేష్ రెడ్డి**

**డీసీసీబి హెడ్ ఆఫీస్ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు**

**26న పాలకవర్గ సమావేశంలో చైర్మన్ ఎన్నిక**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. ఇదివరకు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ గా వ్యవహరించిన పోచారం భాస్కర్ రెడ్డి రాజీనామా తో ఉత్కంఠకు తెరపడింది. దీంతో ఆయన అనంతరం ఇన్చార్జిగా కుంట రమేష్ రెడ్డి ఇన్చార్జ్ డిసిసిబి చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారు. అయితే ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ పదవిపై పెట్టిన అవిశ్వాసం నెగ్గిందని డిసివో శ్రీనివాస్ రావు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఉమ్మడి డిసిసిబి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసివో మాట్లాడుతూ.. ఈనెల 4న చైర్మ న్ పదవి పై వైస్ చైర్మన్ తో సహా కొంతమంది డైరెక్టర్లు అవిశ్వాసంపై వినతి పత్రం అందజేశారన్నారు. దీనికి సంబంధించి అవిశ్వాసంపై ఈనెల 21న పాలక వర్గ సమావేశం నిర్వహిస్తామని, ఈ నెల 5న పాలకవర్గ సభ్యులకు నోటీసులు అందజేశామని తెలిపారు. అవిశ్వాసం పై నిర్వహించిన పాలకవర్గ సమావేశానికి 17 మంది డైరెక్టర్లు హాజరు కాగా సమావేశంలో భాస్కర్ రెడ్డికి వ్యతి రేకంగా 16 మంది ఓటు వేశారని, ఒక్కరూ మాత్రమే భాస్కర్ రెడ్డి వైపు ఓటు వేశారన్నారు. ఎట్టకేలకు అవిశ్వాసం నెగ్గినట్లు వెల్లడించారు. వైస్ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి కి ఇంచార్జ్ చైర్మన్ గా బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిపారు. అదేవిధంగా చైర్మన్ ఎన్నికపై ఈనెల 26న పాలకవర్గ సమావేశాన్ని నిర్వహిస్తామని సీఈవో తెలిపారు. ఇదిలా ఉండగా పాలకవర్గ సభ్యులు గురువారం క్యాంపు నుంచి నేరుగా డిసిసిబి కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశానికి హాజరయ్యారు. కానీ పోచారం భాస్కర్ రెడ్డి మాత్రం పాలకవర్గ సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం. గులాబీ పార్టీకి బిగ్ షాక్..పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ పదవి కోల్పోవడం బిఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. దీంతో డీసీసీబీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకొని సందడి చేశారు. భాస్కర్ రెడ్డి పై అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ శ్రేణులు డిసిసిబి కార్యాలయం వద్ద టపాకాయలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందాన్, కాంగ్రెస్ శ్రేణులు రమేష్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పాత బాన్సువాడలో ఆదివారం...

## కొత్త బాన్సువాడలో సోమవారం హెూలీ పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మన బాన్సువాడలో హెూలీ పండుగ 23.03.2024 శనివారం రాత్రి పాత బాన్సువాడ లో కామదహనం అవుతుంది. 24.03.4024 ఆదివారం రోజు హెూలీ పండుగ. కొత్త బాన్సువాడ 24.03.2024లోని ఆదివారం రాత్రి కామ దహనం అవుతుంది25.03.2024సోమవారం రోజు హెూలీ పండుగ నిర్వహించుకోవాలని స్థానిక పెద్ద హనుమాన్ మందిరం ఆలయ పురోహితుడు అఖిల్ ఆకాష్ శర్మ తెలియజేశారు శ్రీశ్రీ 8331815562 .. మిగతా గ్రామాల వారు సారేగామ కామ దహనం ఉన్నవారు 23.03.2024 శనివారం కామ దహనం జరుపుకోవాలని ఆదివారం రోజు హెూలీ పండుగ చేసుకోవాలి సారగామ కామ దహనం లేనివారు 24.03.2024 ఆదివారం రాత్రి కామ దహనం చేసుకోవాలి 25.03.2024 సోమవారం హెూలీ పండుగ చేసుకోవాలని ఆయన సూచించారు.

## పంట నష్టం పై అధికారుల సర్వే



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో పంట నష్టం పై వ్యవసాయ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పెద్ద మొత్తంలో పంట నష్టం జరిగింది. దీంతో మండల వ్యవసాయ అధికారి రాధా, ఏ ఈ ఓ అఖిలేష్ గ్రామంలో పర్యటించి రైతుల నుంచి పంట నష్టం వివరాలు సేకరించారు. అనంతరం వ్యవసాయ అధికారి రాధ మాట్లాడుతూ.. పూర్తి వివరాలను ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు.

## సైన్స్ బిల్డింగ్ పనులపై విచారణ కమిటీ వేయాలి

**పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీలో 18 కోట్లతో నిర్మిస్తున్న సైన్స్ బిల్డింగ్ పనులపై విచారణ కమిటీ వేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీ రిజిస్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం రాజేశ్వర్ మాట్లాడుతూ యూనివర్సిటీలో నిర్మిస్తున్న సైన్స్ బిల్డింగ్ గత నెల రోజుల కిందటే పగుళ్లు ఏర్పడ్డాయని, పనులు నాణ్యత ప్రమాణాలతో జరగడం లేదని, నత్తనడకన పనులు సాగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు జరిగిన పనులపై విద్యార్థులు ప్రొఫెసర్లు మరియు ఇంజనీర్ తో కలిపి కమిటీ వేయాలని, వచ్చే విద్యా సంవత్సరం లోగా బిల్డింగ్ పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు రవీందర్, దేవిక, అక్షయ్, ఆకాష్, రాకేష్, లహరి పాల్గొన్నారు.


## గాలికుంటు వ్యాధి టీకాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

పశువులలో వచ్చే గాలు కుంటి వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవి ప్రసాద్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పశువులకు గాలుకొంటూ వ్యాధి టీకాల కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రతి రైతు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని లేనిపక్షంలో పశువులు మరణించే ప్రమాదం ఉందన్నారు. పాలిచ్చే పశువుల్లో టీకాలు వేయించినట్లయితే పాల దిగుబడి పూర్తిగా పడిపోయే అవకాశం ఉందన్నారు సూడి కట్టిన పశువులు గాలుకుంటి వ్యాధి సోకినట్లయితే కడుపులో దూడలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ మేరకు 197 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఇట్టి టీకా కార్యక్రమం వచ్చే నెల 14 వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు సుష్మ బుచ్చిబాబు మహేష్ రైతులు ఫజారుద్దీన్ ,రాజు, వీరయ్య వెంకన్న శీను పాల్గొన్నారు..

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్

బిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన చాకలి (భూమని) మల్లయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడం వారి కూతురికి పెళ్లి కుదరడంతో ఈ విషయాన్ని ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్య సుభాష్ రెడ్డికి గ్రామస్తులు తెలిపారు. వెంటనే ఆయన స్పందించి 5000 రూపాయలు ఆర్థిక సాయం గా అందజేశారు. ఈ కార్యక్రమంలో శివానంద్, కృష్ణారెడ్డి, లింగం, బిక్షపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీకి రక్తదానం చేసిన సంతోష్ గౌడ్

**రక్తదానంలో ఆదర్శంగా నిలుస్తున్న కాచాపూర్ యువకులు**

**జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, మూదాం శ్రీధర్ పటేల్,**



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మానస అనే గర్భిణి మహిళకు ఆపరేషన్ నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించడంతో బిక్కనూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన పాలమకుల సంతోష్ గౌడ్ గారి సహకారంతో వారికి కావలసిన ఓ పాజిటివ్ రక్తం సకాలంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ, ఎల్లప్పుడూ ఫోన్ చేసిన రాత్రి పగలు చూడకుండా వెంటనే స్పందించి రక్తదానానికి ముందుకు వస్తున్న కాచాపూర్ గ్రామ యువకులు సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాతలకు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, మూదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.

## త్రాగునీరు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

**క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నాడు, కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని (461) గ్రామపంచాయతీ, మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూర్, మున్సిపల్ ఏరియాలలో ప్రజలకు అందిస్తున్న త్రాగునీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా (461) గ్రామపంచాయతీలు మున్సిపల్ పరిధిలో క్షేత్రస్థాయిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైతే నీటి కొరత ఉన్నచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటి సరఫరా అందించాలనీ సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరు బావులు,హ్యాండ్ పంపులు మరమ్మతులు చేపట్టాలని, నీటి వనలరులపై నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ట్రైబల్, వెనుకబడిన తరగతులు , తదితర వసతి గృహాల్లో నిరంతరం త్రాగు నీరు అందించాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ (గ్రిడ్) ఈఈ సురేందర్, డిపివో హరి ప్రసాద్, మిషన్ భగీరథ (ఇంట్రా) కృష్ణారెడ్డి, డోర్నకల్, తొర్రూర్, మరిపెడ, మహబూబాబాద్, మున్సిపల్ కమిషనర్లు నరేష్ రెడ్డి, శాంత కుమార్, వెంకటేశ్వర్లు, రవీందర్, బిసి, ఎస్సి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ నరసింహ స్వామి ,బాలరాజు, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కవితా గొంతును వినిపించి సామాజిక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారు


**ప్రముఖ కవి డాక్టర్ కాసర్ల నరేష్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




యుగయుగాలుగా.. తరతరాలుగా సమాజం స్తబ్దతకు లోనైన ప్రతి సంద ర్భంలో కవులు తమ కవితా గొంతును బలంగా వినిపించి సామాజికబాధ్యతను సమర్థ వంతంగా నిర్వహించారని ప్రముఖ కవి డాక్టర్ కాసర్ల నరేశ్ రావు అన్నారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో అంతర్జాతీయ కవితా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో "కవిత్వ నిర్మాణ మెలుకువలు" అనే అంశంపై వక్తగా పాల్గొన్న కాసర్ల మాట్లాడుతూ.., లలితకళల్లో ప్రధానమైనది కవిత్వమనీ, దీనిని ఒక తపస్సులా కవులందరూ భావించి, సాధన చేయాలన్నారు. కావ్యహేతువులైన ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసాలతో తమ కవితలను రాటుదేల్చుకోవాలన్నారు. కవిత్వమంటే క్లుప్తత, గుప్తత, ఆప్తతల కలయికగా ఉండాలన్నారు. కవిత్వం వాచ్య లక్షణ వ్యంగ్యశక్తులను అందుకోవాలన్నారు. కవితా దినుసులైన అలంకారాలు, ధ్వని, రసం, ఔచిత్యం, గుణాలను, తమ కవితలలో రంగరించి మంచి కవిత్వం వినిపించాలని కవులకు పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన కవిసమ్మేళనం లో సాయిబాబు "యవ్వన నడక" అనే కవితను వసంతాలక్ష్మణ్ "తనపిలుపు" సిర్పలింగం "ప్రపంచబాధ " అనే కవితను డాక్టర్ కాసర్ల "కవితారుబాయిల"ను డాక్టర్ శారద "తపస్వి" కవితను దారం గంగాధర్ "కవితాదినోత్సవం" స్వర్ణసమత "కవిత్వోదయం" ధనుంజయ, "కవి బాధ్యత" చెన్నశంకర్ ఆటవెలది పద్యాలను హనుమాండ్లు ఆ"రోగ్యమే కవిత్వం" అనే కవితను వినిపించారు.

# బొగ్గు గూడ్స్ వ్యాగన్‌లో చెలరేగిన పొగలు






**ప్రమాదాన్ని నివారించిన అగ్నిమాపక సిబ్బంది**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో గూడ్స్ రైలులో రవాణా చేస్తున్న బొగ్గు వ్యాగన్ లో నిప్పులు చెలరేగాయి. పరిస్థితిని గమనించిన రైల్వే అధికారులు, సిబ్బంది తక్షణమే అన్ని మాపక శాఖ కు సమాచారం అందించారు. దీంతో నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగరావు బృందంతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు.

హుటా హుటిన ఫైర్ సిబ్బంది వ్యాగన్ పైకి ఎక్కి నిప్పు ద్వారా పొగలు రేగుతున్న స్థలంలో కింది భాగం వరకు బొగ్గును తొలగించి నిప్పుతో పాటు పొగను అదుపు చేశారు. అయితే పెద్దపల్లి నుంచి మహారాష్ట్ర వైపునకు రవాణా చేస్తున్న ఈ బొగ్గు గూడ్స్ లోని ఒక వ్యాగన్ లో ఈ విధంగా పొగలు చెలరేగడంతో ఫైర్ సిబ్బంది నియంత్రణ చర్యలు చేపట్టింది. దీంతో స్వల్ప నష్టం మాత్రమే వాటిల్లిందని రైల్వే వర్గాల ద్వారా తెలిసింది. ప్రాథమిక స్థాయిలోనే ఫైర్ సిబ్బంది నిప్పుతో వచ్చిన పొగ ను సకాలానికి చేరుకొని అదుపు చేయని పక్షంలో భారీ గా నష్టం వాటిల్లే పరిస్థితి ఉండేది. ఇందులో భాగంగా నిజామాబాద్ అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్ మాన్ తిరుపతి, డ్రైవర్ కిరణ్ కుమార్, ఫైర్ మెన్ లు ఆశిష్, అరుణ్, నదీమ్ తదితరులు ఉన్నారు.

TIMES OF VARTHA (22-03-24)f_times of varha main (13-2).qxd 3/22/2024 5:53 AM Page 4



## శాంతియుతంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-డీఎస్పీ రవి**



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

ప్రతి ఓటర్ తమ ఓటు హక్కును శాంతియుతంగా వినియోగించుకోవాలని జిల్లా డీఎస్పీ రవి అన్నారు.జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో గురువారం ఓటర్ అవగాహన చైతన్యం కార్యక్రమంలో భాగంగా సాయుధ బలగాలతో శాంతి కవాతును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులతో గ్రామాల్లో రాజకీయ పార్టీల మధ్య ఘర్షణలకు దారితీసేలా పోస్టులు పెట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఎన్నికలు ముగిసే వరకు సోషల్ మీడియాపై నిరంతర నిఘా కొనసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవరెడ్డి,అర్వపల్లి ఎస్ఐ ఎస్.కే.యాకూబ్, పోలీస్ ఉమామహేష్, సతీష్, గోపయ్య, నాగరాజు,సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నివాస గృహాల మధ్యలో అక్రమంగా మినీ బార్

**మెరుపు దాడి చేసిన ట్రైనీ ఐ పి ఎస్ చైతన్య రెడ్డి**

**అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గుపన్ పల్లి లో గల మోటాడి రెడ్డి సంఘ భవనంలో అనుమతి లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న మినీ బార్ పై ట్రైనీ ఐపిఎస్ చైతన్య రెడ్డి, రూరల్ ఎస్ ఎచ్ ఓ మహేష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎలాంటి అనుమతి లేకుండా మద్యం సేవిస్తూన్న దాదాపు 20 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రూరల్ మండలంలోని గుపన్ పల్లిలో ప్రజలకు అవగాహన కోసం పోలీస్ కళాజాత బృందం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రైనీ ఐపీఎస్ చైతన్య రెడ్డి వచ్చారు. కార్యక్రమం అనంతరం మహిళలు, చిన్నపిల్లలు అక్రమంగా బెల్ట్ షాప్ తో పాటు దాబా నడుపుతున్న విషయాన్ని పోలీసుల దృష్టికి తీసు కెళ్లారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఆ మినీ బార్ ( దాబా) వద్దకు చేరుకొని అక్కడ ఖరీదైన మద్యం సేవిస్తూ మాంసాహారం భుజిస్తున్న వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిర్వాహకుడికి ఎలాంటి అనుమతులు లేకుండా మినీ బార్ షాప్ నడుపుతున్న నాగేందర్ గౌడ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికి ఏలాంటి పర్మిషన్ కూడా లేకుండ నడపడంతో పాటు చుట్టుపక్కల



నివాస గృహాలు ఉండడంతో అర్ధ రాత్రి వరకు మద్యం సేవించి న్యూసెన్స్ చేయడమేంటని ప్రశ్నించారు. అంతేకాకుండా అక్కడ మద్యం సేవిస్తున్న వారి వివరాలు సేకరించారు. ఆ మినీ బార్ లో నిర్వాహకుడి కుటుంబ సభ్యులు, మహిళలు కూడా ఉ ఒడడంతో అక్కడ మద్యం తాగినా వారు మహిళలపై ఏదైనా అరాచకానికి పాల్పడితే ఎవరు బాధ్యులు అని హెచ్చరించారు.

## ఐడిఏ (ఇండియన్ డెంటల్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ పెద్దిరెడ్డి మహేష్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ పెద్దిరెడ్డి మహేష్ 2024-25. సంవత్సరానికి ఎన్నికైనారు. గురువారం త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన ప్రమాణ స్వీకార మహెూత్సవాల్లో డాక్టర్ మహేష్ తో పాటు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసినారు .ఈ ప్రమాణస్వీకారమహెూత్సవానికి ముఖ్య అతిథిగా స్టేట్ ఐడిఏ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ నాగు బండి కిరణ్ కుమార్ విచ్చేసి ఎన్నికైన కార్యవర్గం చే ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా దేవరకొండకు చెందిన డాక్టర్ శివ సంతోష్ ప్రసంగించారు. కార్యదర్శిగా డాక్టర్ చిప్పలపల్లి అరుణ్ కుమార్, కోశాధికారిగా డాక్టర్ దేవరశెట్టి దినేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ కోదాడ ,తుంగతుర్తి, తిరుమలగిరి, ఇంకా పలు ప్రాంతాల నుంచి డెంటల్ డాక్టర్లు తమ కుటుంబాలతో సహా పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేతలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు పాకనాటి నరసింహారెడ్డి సతీమణి భారతి (72) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు బిజెపి ముఖ్య నాయకులు వర్ధన్నపేట నియోజకవర్గ మాజి శాసనసభ్యులు బీజేపీ నాయకులు అరూరి రమేష్, వన్నాల శ్రీరాములు, తక్కలపల్లి రాజేశ్వర్ రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, పాకనాటి దామోదర్ రెడ్డి మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌ను కలిసిన మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌ను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన రాజ్ భవన్ లో ఇన్చార్జ్ గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన చైర్మన్ తారిఖ్ అన్సారి ఫ్లవర్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎడపల్లిలో బైక్ చోరీ..వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ ఉ ఒడడంతో ప్రజలు బెంబే లెత్తుతున్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఓ బైక్ ను ఎత్తుకెళ్లారు.వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన షేక్ ఇలియాస్ అనే వ్యక్తికి చెందిన ఏపీ25 ఎం 1643 నెంబరు గల హీరోహెూండా ఫ్యాషన్ ప్లస్ బైక్ ను ఇంటివద్ద పార్క్ చేసి ఉంచాడు.ఈక్రమంలో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆ బైక్ ను దొంగిలించుకొని వెళ్ళారు. బుధవారం ఉదయం ఇంటి బయటకి వచ్చి చూడగా బైక్ లేకపోవడంతో ఆందోళన చెందిన షేక్ ఇలియాస్ స్థానికులకు సమాచారం అందించారు.అలాగే బాధితుడు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇదిలావుండగా ఓగుర్తుతెలియని వ్యక్తి బైక్ చోరీ చేస్తున్న దృశ్యాలు ఇంటివద్ద గల సీసీ కెమెరాల ల్లో నిక్షిప్తమయ్యాయి.

## ఏడుగురు విద్యార్థులు గైర్హాజరు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పదవ తరగతి పబ్లిక్ పరీక్షకు గురువారం ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయినట్లు మండల విద్యాధికారి నాగ్ నాథ్ పేర్కొన్నారు. బోధన్, సాలుర మండలాలలో పదవ తరగతి పరీక్షకు 13కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు 2910 మంది విద్యార్థులకు గాను 2903 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంటఖుర్దు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రాలను పదవ తరగతి ప్రత్యేక పర్యవేక్షణ అధికారుల బృందం సభ్యులు నిజామాబాద్ మండల విద్యాధికారి రామారావు బృందం పరిశీలించడం జరిగిందని నాగనాథ్ తెలిపారు.

## మొక్కజొన్న పంట క్షేత్ర ప్రదర్శన

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్





గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామ ప్రజలకు లక్ష్మీ సీడ్స్ వారి దాదా సంకర జాతి మొక్కజొన్న పంట పైన రైతులకు క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఆ గ్రామ రైతు తన రెండు ఎకరాల పొలంలో యాసంగి పంట గా లక్ష్మి దాదా మొక్కజొన్న నాటడం జరిగింది. ఈ సందర్భంగా మొక్కజొన్న విత్తనాల గురించి కంపెనీ సీనియర్ సేల్స్ ఆఫీసర్ రాకేష్ యాదవ్ మాట్లాడుతూ లక్ష్మీ సీడ్స్ వారి దాదా మొక్కజొన్న విత్తనాలు నాటుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చు అని అన్నారు. ఈ రకంలో మొక్కజొన్న అధిక బరువుతో మంచి ముదురు, నారింజ గింజలు, మొక్కజొన్న కండకి 16 నుండి 18 వరుసలు కలిగి ఉంటాయి. అధిక రోగ నిరోధక శక్తి కలిగి ఉండడం వల్ల రైతులకు పురుగుమందు పిచికారి ఖర్చు చాలా తక్కువ ఉ ఒటుందని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తునూర్ బిజెపి అధ్యక్షునికి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం ఉత్నూర్ బిజెపి గ్రామ అధ్యక్షునిక ఎన్నికైన కయ్యల రవిని గురువారం నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పార్టీ కోసం ఆహోర్నిశలు కృషి చేసిన ఆయను అభినందించారు. దేశంలో, రాష్ట్రంలో బిజెపి అధికారం లక్ష్యంగా పనిచేస్తామన్నారు. దేశంలో ప్రధానమంత్రి మోడీ చేసిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన బోధన్ ఆర్డీఓ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలకేంద్రలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్ సందర్శించారు. కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు.బోధన్ డివిజన్ కు బదిలీపై నూతనంగా వచ్చిన ఆయన అంతరాష్ట్ర చెక్ పోస్టులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బోధన్, కందకుర్తి శివారులలో ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్ లను పరిశీలించడం జరిగిందని అన్నారు. మద్యం,డబ్బు, అక్రమరవాణా జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని 24గంటలు తనిఖీలు కొనసాగుతుంటాయన్నారు.

## ప్రమాద బాధితున్ని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామ శివారులోని గంజి వాగుదగ్గర ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిల్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పోసానిపేటకు చెందిన బలగం రాజయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను కామారెడ్డిలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకొని మాజీ జెడ్పీటిసి పడిగేల రాజేశ్వర రావు బిఆర్ఎస్ నాయకుడు తంకరి రాజేందర్, కృష్ణ తదితరులు పరామర్శించి వైద్యులతో మాట్లాడు మెరుగైన చికిత్స అందించాలని కోరారు.


TIMES OF VARTHA (22-03-24)f_times of varha main (13-2).qxd 3/22/2024 5:53 AM Page 5





# 10 రోజులు కరెంట్ లేకపోతే?

10 రోజులు కరెంట్ లేకపోతే?హీరో త్రిగుణ్ నటించిన తాజా చిత్రం 'లైన్ మ్యాన్'. ఈ చిత్రంతో ఆయన కన్నడ సినీ ఇండిస్ట్రీలోనూ గ్రాండ్ ఎంట్రీ ఇవ్వటానికి సిద్ధమయ్యారు. వి. రఘుశాస్త్రి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా కన్నడ, తెలుగు భాషల్లో విడుదలకు సిద్ధమవుతుండటం విశేషం. పర్పల్ రాక్ ఎంటర్‌టైనర్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ చిత్రానికి ప్రచూర.పి, కాద్రి మణికాంత్, జ్యోతి రఘుశాస్త్రి, భళా స్టూడియో సహ నిర్మాతలు వ్యవహరిస్తున్నారు. ఈనెల 22న ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరో త్రిగుణ్ సినిమా గురించి మాట్లాడుతూ 'ఇది ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటూనే మంచి మెసేజ్‌ను కూడా ఇస్తుంది. అది కూడా మన ప్రకృతికి సంబంధించిన విషయం కావటంతో నాకు కనెక్ట్ అయ్యింది. అందుకే నేను ఈ కథను సెలక్ట్ చేసుకున్నాను. ఈ సినిమా ఓ ప్రత్యేకమైన చిత్రంగా నాకు ఎప్పటికీ గుర్తుండి పోతుంది. ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయనటువంటి కథ కూడా. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఓ గంటపాటు కరెంట్ పోతే మనమెంత బాధపడతామో తెలుసు. అలాంటిది ఓ గ్రామంలో పదిరోజుల పాటు కరెంట్ లేకుండా పోతే అక్కడి పరిస్థితులు ఎలా ఉంటా యనేది సినిమా. అయితే అన్నిరోజుల పాటు గ్రామంలో కరెంట్‌ను లైన్ మ్యాన్ ఎందుకు తీసేశాడనేది సినిమా. చిన్న హార్ట్ టచింగ్ మూమెంట్ ఉంటుంది. డైరెక్టర్ రఘుశాస్త్రిగారు మంచి రైటర్. ఆయన సినిమాను చక్కగా తెరకెక్కించారు. మనం మన పల్లెటూర్లో ఉన్నట్లే నేచురల్‌గా మాట్లాడుతున్నట్లే అనిపిస్తుంది. కామెడీ, చిన్న లవ్ పాయింట్‌తో పాటు హార్ట్ టచింగ్ మెసేజ్



కూడా ఈ చిత్రంలో ఉంటుంది' అని తెలిపారు.

# ఇలాంటి క్లైమాక్స్ రాలేదు

ఇలాంటి క్లైమాక్స్ రాలేదురక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్ హీరో, హీరోయిన్లుగా నటించిన చిత్రం 'శశివదనే'. గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్.వి.ఎస్. స్టూడియోస్ బ్యానర్స్‌పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల నిర్మించారు. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాకు సాయి మోహన్ ఉబ్బర దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 19న సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చిత్ర సమర్పకురాలు గౌరీ నాయుడు మాట్లాడుతూ, 'రక్షిత్, కోమలీ, నిర్మాతలు అభిలాష్, అహితేజ సహా సపోర్ట్ చేసిన అందరికీ థ్యాంక్స్' అని అన్నారు. 'రక్షిత్ అట్లూరి, కోమలి చక్కగా నటించారు. సాంగ్స్, టీజర్ అందరికీ నచ్చాయి. అలాగే సినిమాను కూడా పెద్ద హిట్ చేస్తారని నమ్ముతున్నాను' అని నిర్మాత అభిలాష్ రెడ్డి అన్నారు. దర్శకుడు సాయి మోహన్ ఉబ్బర మాట్లాడుతూ, 'ఇప్పటి వరకు విడుదలైన టీజర్, మూడు పాటలకు ప్రేక్షకుల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమా టైటిల్, పాటలు ఎంత సాఫ్ట్‌గా అనిపిస్తున్నాయో సినిమా అంత హార్డ్ హిట్టింగ్‌గా ఉంటుంది. మూవీ చూసిన తర్వాత ఓ ఆలోచనతో ఆడియెన్స్ బయటకు వస్తారు' అని తెలిపారు. 'అందరూ ఇచ్చిన సపోర్ట్‌తో మార్కెట్‌లో మా సినిమాకు ఓ మార్క్ వచ్చింది. ఇలాంటి క్లైమాక్స్‌తో సినిమా ఇప్పటి వరకు రాలేదని నేను చెప్పగలను' అని నిర్మాత అహితేజ బెల్లంకొండ అన్నారు. హీరో రక్షిత్ అట్లూరి మాట్లాడుతూ, 'సినిమా ఫస్ట్ కాపీ చూసుకుని కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. సినిమా చాలా బ్రహ్మాండంగా వచ్చింది' అని చెప్పారు.






## విశ్వంభర కీలక షెడ్యూల్ పూర్తి

విశ్వంభర కీలక షెడ్యూల్ పూర్తిచిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం 'విశ్వంభర'. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్ర టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక అంచనాలు ఆకాశాన్ని తాకాయి. తాజాగా హైదరాబాద్‌లో ఓ కీలక షెడ్యూల్‌ను చిత్ర బృందం పూర్తి చేసుకుంది. చిరంజీవి, త్రిష కృష్ణన్ తదితరులు షూటింగ్‌లో పాల్గొన్నారు. ఈ షెడ్యూల్‌లో కొన్ని టాకీ పార్ట్స్, పాట, యాక్షన్ బ్లాక్‌ని చిత్రీకరించారు. చిరంజీవి నివాసంలో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణితో సహా మొత్తం బృందంతో పాటు త్రిష కృష్ణన్ దిగిన కొన్ని ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ మెగా ఫాంటసీ అడ్వెంచర్‌ను యువి క్రియేషన్స్ నిర్మిస్తోంది. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2025 సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల కానుంది.

## తలకోన రిలీజ్‌కి రెడీ

అక్షర క్రియేషన్ పతాకంపై నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్ రెడ్డి (చేవెళ్ల) నిర్మాతగా అప్సర రాణి ప్రధాన పాత్రలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ 'తలకోన'. ఈ చిత్రం ఈనెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రి రిలీజ్ వేడుక నిర్వహించారు. నిర్మాత శ్రీదర్ రెడ్డి మాట్లాడుతూ, 'మా హీరోయిన్ అప్సర రాణీ ఇప్పటి వరకు చేయని వెరైటీ సబెక్ట్ ఇది.అవుట్ అండ్ అవుట్ యాక్షన్ నేపథ్యంలో సాగే ఈ కథాంశం మొత్తం ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండబోతోంది. అలాగే అదే అడవిలో ఇంకో కోణం కూడా ఉంటుందని చూపించాం' అని అన్నారు.



## గ్రాండ్‌గా RC 16 లాంచ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు కాంబినేషన్ లో తెరకెక్కబోయే చిత్రాన్ని బుధవారం గ్రాండ్ గా లాంచ్ చేశారు. హైదరాబాద్‌లో RC 16 ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు మేకర్స్. ఈ కార్యక్రమానికి హీరోయిన్ జాన్వీ కపూర్, మ్యూజిక్ డైరెక్టర్ ఎఆర్ రెహ్మాన్, డైరెక్టర్స్ శంకర్, సుకుమార్, రామ చరణ్, మెగాస్టార్ చిరంజీవి, బోనీ కపూర్, అల్లు అరవింద్ తదితరులు హాజరయ్యారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ జరుపుకుంటున్న ఈ మూవీని పాన్ ఇండియా స్థాయిలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఈ మూవీ పూజా కార్యక్రమానికి సంబంధించిన వీడియో, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి.

## బర్త్ డేకి అదిరిపోయే సర్‌ప్రైజ్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తాజాగా సుకుమార్ దర్శకత్వంలో చేస్తోన్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ పుష్ప 2 ది రూల్. రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియన్ మూవీకి రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే చాలా వరకు షూటింగ్ జరుపుకున్న పుష్ప 2 సినిమా నుండి ఏప్రిల్ 8న అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా ఒక అదిరిపోయే సర్‌ప్రైజ్‌ని టీమ్ ప్లాన్ చేస్తోందని తెలిసింది. దీనికి సంబంధించి త్వరలో పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందట. ఫహాద్ ఫాసిల్, ప్రకాష్ రాజ్, జగపతి బాబు, సునీల్, అనసూయ తదితరులు కీలక పాత్రలు చేస్తున్న ఈ మూవీ ఆగష్టు 15న గ్రాండ్‌గా అత్యధిక థియేటర్స్ లో ఆడియన్స్ ముందుకి రానుంది.

## జ్వరం కీళ్లవ్యాధులపై ఉచిత వైద్య శిబిరం

టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా రాయపర్తి ఆరోగ్యకేంద్రం పరిధిలోని నల్లబెల్లి గ్రామ ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండలం రాంధన్ తాండా గ్రామంలో జ్వరం, కీళ్ళవ్యాదులు, చికెన్ గున్యాతో బాధపడుతున్న వారందరికి డాక్టర్ సౌమ్య శ్రీ నేతృత్వంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఈ శిబిరంలో సుమారు 192మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం ఆమె పరిసరాల పరిశుభ్రతపై అవగాహనను కలిగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రాజు, హెల్త్ అసిస్టెంట్ ప్రేమ్ ప్రసాద్, ఏఎన్ఎం దేవయాని, పంచాయితీ సెక్రటరీ ప్రణీత్, ఆశ వర్కర్ లత, కిరణ్ మై, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'రజాకార్' సినిమా నిర్మాతకు బెదిరింపు కాల్స్

### సిఆర్‌పిఎఫ్ భద్రత కల్పించిన కేంద్రం

నిజాం హయాంలో హైదరాబాద్ రాష్ట్రంలో జరిగిన దారుణ ఘటనల ఆధారంగా చరిత్ర కెక్కిన రజాకార్ సినిమా నిర్మాత గూడురు నారాయణ రెడ్డికి గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి. తనకు దాదాపు 1100 వరకు బెదిరింపు కాల్స్ వచ్చా యని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత తనకు వచ్చిన బెదిరింపుకాల్స్‌కు సంబంధించి కేంద్ర హెూం శాఖకు కూడా ఫిర్యాదు చేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ఆయనకు భద్రతను కల్పించింది. 1o1 సిఆర్‌పిఎఫ్ జవాన్లను భద్రత నిమిత్తం కేటాయించింది. నిఘా వర్గాల ద్వారా దర్యాప్తు చేసిన అనంతరం కేంద్రం భద్రతను కల్పించింది. కాగా, గూడురు నారాయణ రెడ్డి నిర్మాతగా, యాటా సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన 'రజాకార్' సినిమా పాజిటివ్ టాక్‌ను తెచ్చుకుంది. ఈ సినిమాలో ప్రముఖ యాంకర్ అనసూయ భరద్వాజ్ కీలక పాత్ర పోషించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఈ సినిమా విడుదల కావాల్సింది. కొన్ని కారణాల వల్ల అప్పుడు విడుదల కాలేదు. ఇటీవల ఈ సినిమాను విడుదల చేశారు.

## అప్సర రాణి కొత్త సినిమా ప్రారంభం



అరుణ్ ఆదిత్య, అప్సర రాణి జంటగా వినూత్న సెల్యూలాయిడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై కృష్ణబాబు దర్శకత్వంలో కొత్త సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం హైదరాబాద్ ఫిలింనగర్ దైవ సన్నిధానంలో జరిగింది. జస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను సమర్పిస్తోంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ వి.సముద్ర తొలిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించగా ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ హీరోయిన్‌పై క్లాప్ కొట్టారు. సంగీత దర్శకురాలు యం.యం.శ్రీలేఖ కెమెరా స్విచ్చాన్ చేశారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణబాబు మాట్లాడుతూ "ఏప్రిల్ 20 నుంచి 10 రోజుల పాటు మొదటి షెడ్యూల్ చేస్తాం. త్వరలోనే ఈ సినిమా టైటిల్ ప్రకటి స్తాం"అని అన్నారు. అప్సరరాణి మాట్లాడుతూ " మంచి రోజు ఈ సినిమా ప్రారంభమైంది. నా కెరీర్‌కు ఈ సినిమా ఎంతో ఉపయోగపడుతుందన్న నమ్మకం ఉంది"అని తెలిపారు. యం యం శ్రీలేఖ మాట్లాడుతూ "ఈ సినిమా పాటలు చాలా బాగా వచ్చాయి. పాటలు అందరినీ ఆకట్టుకుంటాయి. స్క్రిప్ట్ అద్భుతంగా ఉంది"అనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి సీఎన్ గోపినాథ్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

## భలే జోడీ: సుహాస్ పక్కన హీరోయిన్‌గా మహానటి!



కమెడియన్ గా వచ్చి అడపాదడపా హీరోగా నటించిన యాక్టర్లు చాలామందే ఉన్నారు. ఒకప్పటి కమేడియన్ రాజబాబు ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉంటారు. ఆ తర్వాత అలీ, సునీల్ వంటివారు హీరోలుగా తమను తాము నిరూపించుకున్నారు. ఇప్పుడు సుహాస్ కూడా హీరోగా నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నాడు. సుహాస్ షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలుపెట్టి, కమెడియన్ గా తెలుగు తెరపై ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత కలర్ ఫోటో మూవీతో తనలో హీరో మెటీరియల్ ఉందని నిరూపించుకున్నాడు. ఇటీవల విడుదలైన అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్ మూవీతో పాజిటివ్ టాక్ సంపాదించుకున్నాడు. సుహాస్ హీరోగా మరో మూవీ తెరకెక్కుతోంది. దీని పేరు 'ఉప్పు కప్పురంబు'! ఈ మూవీలో సుహాస్ ఓ స్టార్ హీరోయిన్ తో జత కడుతున్నాడు. ఆమె మరెవరో కాదు.. మహానటి ఫేమ్ కీర్తి సురేశ్! అమెజాన్ ప్రైమ్ రూపొందిస్తున్న ఈ మూవీ డైరెక్టుగా ఓటీటీలోనే రిలీజ్ అవుతుంది. ఐవి శశి దర్శకత్వంలో రాధికా లావు ఈ మూవీని నిర్మిస్తున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
22-03-2024


# ఐపీఎల్ పండగొచ్చె!

### నేటి నుంచి ఐపీఎల్ 17 షురూ

### ఆరంభ మ్యాచ్‌లో చెన్నై, బెంగళూర్ ఢీ



ధనాధన్‌కు వేళాయే. పరుగుల పండుగ వచ్చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్ నేటి నుంచి ఆరంభం. చెన్నైలోని ఎం.ఏ చిదంబరం స్టేడియంలో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ సీజన్ తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి. ఆరంభ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ఆరంభం కానుండగా.. మిగతా మ్యాచులు 7.30 గంటలకే షురూ అవుతాయి. ఐపీఎల్ సీజన్‌కు ఆరంభ వేడుకలు ఆది నుంచి ప్రత్యేకం. ఈ సీజన్‌కు సైతం బీసీసీఐ ఆరంభ వేడుకలను ఘనంగా ప్రణాళిక చేసింది. దిగ్గజ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ బాణీలు, బాలీవుడ్ నటులు అక్షరు కుమార్, టైగర్ ష్రాఫ్ నృత్య ప్రదర్శన ఆరంభ వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలువనుంది. ప్రముఖ బాలీవుడు గాయకులు, దక్షిణాది గాయకులు నేడు చెపాక్‌లో ఆటపాటలతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు.

### కప్పు కల తీరేనా?

ఐసీసీ ప్రపంచకప్ సాధించాలని ప్రతి క్రికెటర్ కలలు కంటాడు. ఇప్పుడు ఆ స్థాయిలో ప్రతి క్రికెటర్ ఐపీఎల్ టైటిల్ అందుకోవాలని స్వప్నిస్తున్నాడు. భారత క్రికెట్ కింగ్ విరాట్ కోహ్లి సైతం ఈ జాబితాలోనే ఉన్నాడు. 16 సీజన్లుగా రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న విరాట్ కోహ్లి ఇప్పటివరకు ఒక్క టైటిల్ అందుకోలేదు. 16 ఏండ్ల ఐపీఎల్ చరిత్రలో నాలుగు జట్లు ఇప్పటివరకు టైటిల్‌ను తాకలేదు. రాయల్ చాలెంజర్స్ బెంగళూర్, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్‌జెయింట్స్ తొలి కప్పు వేటలో ఉన్నాయి. ఇందులో లక్నో సూపర్‌జెయింట్స్ మాత్రమే రెండు సీజన్ల నుంచి ఐపీఎల్‌లో పోటీపడుతుండగా.. మిగతా మూడు జట్లు ఐపీఎల్ ఆరంభం నుంచి టైటిల్ కోసం పోరాడుతున్నాయి. నాయకత్వ బాధ్యతల నుంచి విరాట్ కోహ్లి తప్పుకున్నా.. ఆ జట్టు టైటిల్ ఆశల భారం అతడే మోస్తున్నాడు. ఈ ఏడాది మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఆర్సీబీ మహిళల జట్టు చాంపియన్‌గా నిలిచింది. ఆ స్ఫూర్తితో కోహ్లి అండ్ కో సైతం టైటిల్ సాధిస్తారనే నమ్మకం అభిమానుల్లో కనిపిస్తుంది. ఇక పలుమార్లు గ్రూప్ దశలో అగ్రజట్టుగా నిలిచినా టైటిల్‌కు ఆమడ దూరంలో నిలిచిన జట్టు ఢిల్లీ క్యాపిటల్స్. నాయకత్వంతో పాటు జట్టు పేరులో మార్పు చేసినా.. కప్పు మాత్రం అందని ద్రాక్షగానే మిగిలింది. అసమాన పునరాగమనం చేస్తున్న రిషబ్ పంత్.. ఈ ప్రయాణంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు తొలి టైటిల్ అందిస్తాడనే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, రిషబ్ పంత్ అభిమానుల దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. పంజాబ్ కింగ్ కథ ఓ వ్యథ. చీఫ్ కోచ్ నుంచి కెప్టెన్సీ బాధ్యతల వరకు ఆ జట్టు చేయని ప్రయోగం లేదు. ఆఖరుకు కింగ్స్ ఎలెవన్ పంజాబ్ నుంచి పంజాబ్ కింగ్స్‌గా పేరు మార్చుకున్నారు. అయినా, ఎటువంటి ఫలితం లేదు. ప్రతీ జింటా జట్టు ఈసారైనా టైటిల్ కొడుతుందేమో చూడాలి. కొత్త జట్టు లక్నో సూపర్‌జెయింట్స్ రెండు సీజన్లలో ఆకట్టుకునే ప్రదర్శన చేసింది. కెఎల్ రాహుల్, గౌతం గంభీర్ ద్వయం సూపర్ జెయింట్స్‌ను లీగ్‌లో ఆకర్షణీయ జట్టుగా నిలిపారు. ఈ సీజన్‌లో గౌతం గంభీర్ దూరమయ్యాడు. గతంలో పుణె సూపర్ జెయింట్స్ జట్టుతో టైటిల్ వేటలో ఆఖరు అడుగులో బోల్తాపడిన యాజమాన్యం ఇప్పుడు లక్నో సూపర్‌జెయింట్స్‌తోనైనా ఆ కల తీర్చుకుంటారేమో చూడాలి.

### మరోసారి కొట్టాలని..!

ఐపీఎల్‌లో ఓ కప్పు నెగ్గినా చాలు అనుకునే జట్లు ఓ వైపు ఉండగా.. వరుసగా టైటిళ్లు సాధిస్తూ వెళ్తున్న జట్లు మరోవైపు ఉన్నాయి. ఐపీఎల్ టైటిల్ వేటలో అత్యంత విజయవంతమైన జట్లలో చెన్నై సూపర్‌కింగ్స్, ముంబయి ఇండియన్స్ ముందువరుసలో ఉంటాయి. చెన్నై సూపర్‌కింగ్స్ 14 సీజన్లలో ఏకంగా ఐదు టైటిళ్లు సాధించగా, ముంబయి ఇండియన్స్ 16 సీజన్లలో ఐదు ట్రోఫీలు సొంతం చేసుకుంది. చెన్నై సూపర్‌కింగ్స్ ఎం.ఎస్ ధోని నాయకత్వంలో ఐదు ట్రోఫీలు నెగ్గగా.. ముంబయి ఇండియన్స్ రోహిత్ శర్మ సారథ్యంలో ఆ ఘనత సాధించింది. ఐపీఎల్ 17లో ఎం.ఎస్ ధోని, రోహిత్ శర్మలు నాయకత్వ బాధ్యతలకు దూరమైనా.. ఆ రెండు జట్లు టైటిల్ వేటకు చేరువగానే ఉన్నాయి. ఈ సీజన్ టైటిల్ రేసులో చెన్నై సూపర్‌కింగ్స్, ముంబయి ఇండియన్స్ సహజంగానే హాట్ ఫేవరేట్లుగా ఉన్నాయి. కోల్‌కత నైట్‌రైడర్స్ ఐపీఎల్‌లో రెండు టైటిళ్లు సాధించింది. గౌతం గంభీర్ సారథ్యంలో నైట్‌రైడర్స్ చాంపియన్‌గా నిలిచింది. ఇటీవల యువ నాయకత్వంతో ప్రయోగం చేసిన కోల్‌కత నైట్‌రైడర్స్ ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో గౌతం గంభీర్‌ను నైట్‌రైడర్స్ చీఫ్ మెంటార్‌గా తీసుకుంది. రెండు ట్రోఫీలు అందించిన సారథి ఇప్పుడు తెరవెనుక రథ సారథ్య బాధ్యతలు తీసుకున్నాడు. దీంతో కోల్‌కత నైట్‌రైడర్స్ శిబిరం మరోసారి టైటిల్‌పై కన్నేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ఐపీఎల్ మాజీ చాంపియన్లు. ఐపీఎల్ ట్రోఫీ సాధించినా.. ఈ రెండు జట్లు ఎన్నడూ ఓ సీజన్‌ను టైటిల్ ఫేవరేట్‌గా మొదలుపెట్టలేదు. అందుకు ఎన్నో కారణాలు ఉన్నాయి. ఈ సీజన్ అందుకు మినహాయింపు కాదు. సంజు శాంసన్ సారథ్యంలో రాయల్స్ గత రెండు సీజన్లుగా ఆకట్టుకునే ప్రదర్శన చేస్తుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో విశేష విజయాలు సాధించిన పాట్ కమిన్స్‌కు కెప్టెన్సీ అప్పగించిన సన్‌రైజర్స్.. ఈ సీజన్‌లో మళ్లీ కప్పు కొట్టాలని తపిస్తోంది. ఎస్ఏ20 లీగ్‌లో వరుసగా రెండు సీజన్లుగా చాంపియన్‌గా నిలిచిన సన్‌రైజర్స్ ఫ్రాంఛైజీ.. ఐపీఎల్‌లోనూ ఆ గెలుపు మంత్ర అమలు చేయాలని చూస్తోంది. గుజరాత్ టైటాన్స్ తొలి రెండు సీజన్లలోనే తడాఖా చూపించింది. హార్దిక్ పాండ్య సారథ్యంలో టైటాన్స్ అంచనాలను మించి రాణించింది. అరంగేట్ర సీజన్లోనే చాంపియన్‌గా నిలిచి, రెండో సీజన్లో రన్నరప్‌గా నిలిచింది. ఈ సీజన్‌కు హార్దిక్ పాండ్య నాయకత్వ సేవలు దూరమయ్యాయి. తెరవెనుక యంత్రాంగం కొనసాగుతుండగా.. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వచ్చాడు. ఈ సీజన్లో టైటాన్స్‌కు కఠిన పరీక్ష ఎదురుకానుంది.

### ఈగల్స్ వేట 23 నుంచి!

నేడు చెపాక్‌లో చెన్నై, బెంగళూర్ మ్యాచ్‌తో ఐపీఎల్ 17వ సీజన్ టైటిల్ వేట షురూ కానుండగా.. ఆరెంజ్ ఆర్మీ మరుసటి రోజు తన టైటిల్ వేటను మొదలెట్టనుంది. ఈగల్స్ ఐపీఎల్‌లో తొలి మ్యాచ్‌ను శనివారం ఆడనుంది. కోల్‌కత ఈడెన్ గార్డెన్ వేదికగా నైట్‌రైడర్స్‌తో తలపడనుంది. సొంత గడ్డపై ఈనెల 27న ముంబయి ఇండియన్స్‌తో తలపడనుంది. హైదరాబాద్ వేదికగా జరిగే ముంబయి ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ టికెట్లు ఇప్పటికే అమ్ముడయ్యాయి. తొలి దశ షెడ్యూల్‌లోనే ఏప్రిల్ 5న చెన్నై సూపర్‌కింగ్స్‌తో సన్‌రైజర్స్ ఉప్పల్ వేదికగా తలపడనుంది. తొలి నాలుగు మ్యాచుల్లో వరుసగా కోల్‌కత నైట్‌రైడర్స్, ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ వంటి అగ్రజట్లతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఢకొట్టనుంది.

## సారథ్యానికి సెలవు

### కెప్టెన్సీ వదిలేసిన ఎం.ఎస్ ధోని

### సూపర్‌కింగ్స్ కొత్త కెప్టెన్ రుతురాజ్



**చెన్నై :** ' ఈ సీజన్‌లో కొత్త పాత్ర కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' ఐపీఎల్ ఆరంభాని కి ఓ పది రోజుల ముంగిట మహేంద్ర సింగ్ ధోని సోషల్ మీడియా పోస్ట్ ఇది. అభిమానుల కోసం మరో సీజన్ ఆడేందుకు మోకాలి గాయానికి శస్త్రచికత్స సైతం చేయించుకున్న మహి.. ఐపీఎల్ 17లో కచ్చితంగా ఆడుతాడని తెలుసు. అయినా, సూపర్‌కింగ్స్ శిబిరంలో ఇంకా సరికొత్త బాధ్యత ఏమైఉంటందని అభిమానుల్లో విపరీత చర్చ నడిచింది. ఈ సస్పెన్స్‌కు సూపర్‌కింగ్స్ యాజమాన్యం గురువారం తెరదించింది. ఎం.ఎస్ ధోని నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్నట్టు తెలిపింది. యువ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ చెన్నై సూపర్‌కింగ్స్ కొత్త కెప్టెన్ అని ప్రకటించింది. 42 ఏండ్ల ధోని.. ఐపీఎల్ 16లోనూ నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. రవీంద్ర జడేజాకు నాయకత్వ బాధ్యతలు అప్పగించగా.. అతడు ఆశించిన ఫలితాలు రాబట్టలేదు. దీంతో సీజన్ మధ్యలోనే కెప్టెన్సీ వదిలేసి ఫ్రాంఛైజీ నుంచి వెళ్లిపోయాడు. ఐపీఎల్17 ముంగిట మళ్లీ ధోని కెప్టెన్సీ వదులుకోగా.. రుతురాజ్ గైక్వాడ్‌కు నాయకత్వ పగ్గాలు దక్కాయి. ఎం.ఎస్ ధోని సూపర్‌కింగ్స్‌ను 212 ఐపీఎల్ మ్యాచ్‌లో కెప్టెన్‌గా నడిపించగా.. 128 విజయాలు సాధించి, 82 పరాజయాలు చవిచూశాడు.

## టాప్‌లోనే సూర్యకుమార్

### టాప్‌లోనే సూర్యకుమార్ - ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ విడుదల



**లండన్:** అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) విడుదల చేసిన తాజా టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా మిస్టర్ 360 డిగ్రీస్ సూర్యకుమార్ టాప్‌లోనే నిలిచాడు. ఐసిసి బుధవారం విడుదల చేసిన బ్యాటర్ల జాబితాలో సూర్యకుమార్ యాదవ్ 861పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇది ముంబయి ఇండియన్స్‌కు ఊరటనిచ్చే అంశం. గత మూడు నెలలుగా టి20 క్రికెట్‌కు దూరంగా ఉన్నప్పటికీ సూర్యకుమార్ నంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకోవడం విశేషం. రెండోస్థానంలో ఇంగ్లండ్ సంచలనం ఫిల్ సాల్ట్(802పాయింట్లు) నిలిచాడు. టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ 714పాయింట్లతో ఏకంగా 6వ స్థానానికి ఎగబాకాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ అనూహ్యంగా అగ్రస్థానానికి ఎగబాకాడు. తాజా ర్యాంకింగ్‌లో ఆదిల్ రషీద్ 726పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఇక ఐర్లాండ్‌తో జరిగిన మూడు టి20ల సిరీస్‌ను ఆఫ్ఘనిస్తాన్ జట్టు 2-1తో చేజిక్కించుకోవడం కీలకపాత్ర పోషించిన రషీద్ ఖాన్ టాప్-10 బౌలర్ల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఈ సిరీస్‌లో 25ఏళ్ల రషీద్ ఖాన్ 8వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. బౌలర్ల టాప్-10 జాబితాలో అక్షర్ పటేల్ 4వ, రవి బిష్ణోరు 6వ స్థానంలో నిలిచారు.

## ఫ్లాగ్‌బేరర్ శరత్ కమల్

### చెఫ్‌డీ మిషన్‌గా మేరీకోమ్

### భారత ఒలింపిక్ సంఘం వెల్లడి

**న్యూఢిల్లీ :** 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారత పతాకధారిగా వెటరన్ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు అచంట శరత్ కమల్ వ్యవహరించనున్నాడు. పారిస్ ఒలింపిక్స్ ఆరంభ వేడుకల్లో భారత అథ్లెట్ల బృందాన్ని శరత్ కమల్ ఫ్లాగ్‌బేరర్‌గా ముందుండి నడిపించనున్నాడు. 41 ఏండ్ల అచంట శరత్ కమల్ 'భారత జట్టు ఐక్యత, స్ఫూర్తికి పారిస్ వేదికగా ప్రతీకగా నిలుస్తాడని' భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) ఓ ప్రకటనలో తెలిపింది. దిగ్గజ మహిళా బాక్సర్, ఆరు సార్లు ప్రపంచ చాంపియన్ మేరీకోమ్ పారిస్ ఒలింపిక్స్ చెఫ్‌డీ మిషన్‌గా బాధ్యతలు తీసుకోనుంది. ఆమెకు శివ కేశవన్ డిప్యూటీగా ఉండనున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో కీలక షూటర్ల బృందానికి గగన్ నారంగ్ పర్యవేక్షణ బాధ్యతలు తీసుకోనున్నాడు. ఈ మేరకు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) గురువారం ఓ ప్రకటనలో తెలిపింది.



## ఇసిల నియామకంపై స్టేకు సుప్రీం నిరాకరణ

### ఈ దశలో నిలిపివేస్తే గందరగోళం

### సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల ముందు ఈసీల నియామకం అంశం చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం కొత్తగా తీసుకొచ్చిన ఈ చట్టాన్ని నిలిపివేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు కాగా, దీనిపై కోర్టు గురువారం విచారణ జరిపింది. ఈ చట్టంపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ దశలో నిలిపివేస్తే అది గందరగోళానికి , అనిశ్చితికి దారి తీస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అందుకే దీనిపై ఇప్పుడు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. ఈ సందర్భంగా ఇటీవల ఈసీలుగా బాధ్యతలు చేపట్టిన మాజీ ఐఏఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్ సింగ్ నియామకాలను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. కొత్తగా నియమితులైన వారిపై ఎలాంటి ఆరోపణలు లేవని పేర్కొంది. " ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ. అది పాలనాయంత్రాంగం కింద పనిచేస్తుందని చెప్పకూడదు. ఈసీల నియామకం కోసం కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం తప్పు అని భావించలేం. ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. ఈ సమయంలో సమతుల్యత పాటించాల్సిన అవసరం చాలా ముఖ్యం " అని ధర్మాసనం అభిప్రాయపడింది. కొత్త చట్టం ప్రకారం ఇటీవల చేపట్టిన ఈసీ నియామకాలపై స్టే ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు కొట్టేసింది. ఇక , ఈసీల నియామకం కోసం సీజేఐతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తూ 2023లో ఇచ్చిన తీర్పును ధర్మాసనం ప్రస్తావించింది. ఈ అంశంపై పార్లమెంట్ చట్టం చేసే వరకే తాత్కాలిక కమిటీ అమలులో ఉంటుందని తాము గతంలోనే స్పష్టం చేశామని తెలిపింది. అయితే కొత్త చట్టం రాజ్యాంగ బద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన ప్రధాన పిటిషన్లను తాము పరిశీలిస్తామని ధర్మాసనం తెలిపింది. వీటిపై ఆరు వారాల్లోగా తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రాన్ని ఆదేశించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను ఏప్రిల్ 5 నాటికి వాయిదా వేసింది. 2023 చట్టం రూపొందించక ముందు ఎన్నికల కమిషనర్ల నియామక తాత్కాలిక కమిటీలో ప్రధాని , సీజేఐ , లోక్‌సభలోవిపక్షనేత సభ్యులుగా ఉన్నారు. కొత్త చట్టం ప్రకారం ఏర్పడిన కమిటీలో సీజేఐ స్థానంలో కేంద్ర మంత్రికి చోటు కల్పించారు. దీన్ని సవాలు చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై కేంద్రం బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. కొత్త చట్టంలో సీజేఐకు చోటు కల్పించక పోవడాన్ని సమర్థించుకుంది. కమిటీలో న్యాయ సభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్న వాదన సరికాదని తెలిపింది.

## ఐదుగురితో కాంగ్రెస్ రెండో జాబితా

(మొదటి పేజీ తరువాయి)..




(అశ్వారావుపేట) భేటీలో పాల్గొన్నారు. వీరితో ఉమ్మడిగా, విడివిడిగా సమావేశమైన మున్షీ ఖమ్మం నుంచి ఎవరు పోటీ చేస్తే బాగుంటుందన్న దానిపై అభిప్రాయాలు తీసుకున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన టీచర్ ఆత్రం సుగుణ : ఆదిలాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉంటారని భావిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆత్రం సుగుణ గురువారం కాంగ్రెస్‌లో చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కల సమక్షంలో ఆమె పార్టీ కండువా కప్పుకున్నారు. సుగుణ బుధవారమే తన ఉద్యోగానికి సుగుణ రాజీనామా చేసిన నేపథ్యంలో ఆమె అభ్యర్థిత్వం ఖరారైనట్టేనని అంటున్నారు. అయితే రిమ్స్‌లో వైద్యురాలిగా ఉన్న సుమలత కూడా ఇటీవల సీఎంను కలిశారు. ఆమె కూడా ఉద్యోగానికి రాజీనామా చేయాలని భావించారు. ఆమె పేరు ఖరారైందనే వార్తలు వెలువడ్డాయి. కానీ తాజాగా ఆత్రం సుగుణ పేరు తెరపైకి వచ్చింది.

రెండు మాలలకా? : మూడు ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో రెండు మాలలకు ఇవ్వడంపై కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నాగర్‌కర్నూల్ (మల్లు రవి), పెద్దపల్లి (గడ్డం వంశీ) రెండు స్థానాలను మాలలకే ఎలా ఇస్తారని మాదిగ సామాజిక వర్గం నేతలు ప్రశ్నిస్తున్నారు. అయితే మెదక్ స్థానానికి మంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె త్రిష పేరును పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక్కడ నీలం మధు ముదిరాజ్‌కు ఖరారు కాని పక్షంలో త్రిష పేరు ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక నిజామాబాద్‌లో జీవన్‌రెడ్డి, కరీంనగర్‌లో ప్రవీణ్‌రెడ్డి, హైదరాబాద్‌లో షెహనాజ్ తబుస్సుమ్, ఖమ్మంలో పొంగులేటి ప్రసాదరెడ్డిల పేర్లు వినిపిస్తున్నాయి. భువనగిరికి చామల కిరణ్ లేదా కోమటిరెడ్డి లక్ష్మిలలో ఒకరు ఖరారయ్యే అవకాశాలున్నాయి.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
22-03-2024


## దేశ గౌరవం పెరగాలంటే ప్రధాని మోడీ మళ్లీ గెలవాలి

(మొదటి పేజీ తరువాయి)..



అనేక శక్తులు మోడీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని, వాటిని తిప్పి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గురువారం బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో బస్తీ పర్యటన చేశారు. అనంతరం సీఈ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నాలుగు పార్టీలతో దేశంలో ఎన్డీయే కూటమి ఏర్పడిందని, ఇటీవల తమిళనాడులో ప్రాంతీయ పార్టీలను కలిసి మాట్లాడి ఎన్డీయే కూటమిలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, అమెరికా లాంటి అగ్రదేశాలు కూడా కష్టం వచ్చినప్పుడు మోడీని సంప్రదిస్తున్నాయన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ మోదీని కలిసి రష్యా – ఉక్రెయిన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఏదో రకంగా నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచానికి ఒక నాయకుడిగా, దేశానికి ప్రధాని నరేంద్రమోదీ కీలక పాత్ర పోషిస్తున్నారని, గతంలో ఎక్కడా కూడా కనిపించని దేశం మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాలను శాసించే స్థాయిలో ఉందని పాక్, చైనా దేశాలు సహించలేకపోతున్నాయన్నారు. మేక్ ఇన్ ఇండియాతో చైనా వెనకబడిపోయిందన్నారు. ఆ కారణంగా చైనా దేశం భారత్ మీద కక్ష గట్టి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోదీని ఓడించాలని కుట్రలు చేస్తోందన్నారు.

### మొదటిసారి దేశంలో మార్పు కనిపిస్తోంది:

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నరేంద్ర మోదీ నాయకత్వంలో మొదటిసారి దేశంలో మార్పు కనిపిస్తోందని తెలిపారు. దేశ అభివృద్ధి, దేశ గౌరవాన్ని వ్యతిరేకించే శక్తుల ఓట్లు ఎక్కువ పోలయ్యే అవకాశం లేకపోలేదన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఒక్కరు దేశం కోసం, అభివృద్ధి కోసం, దేశ గౌరవం కోసం, ఆధ్యాత్మికం కోసం పోలింగ్ లో పాల్గొనాలని, అయోధ్యలో భవ్యమైన రామమందిర నిర్మాణం, కాశీ విశ్వనాథ ఆలయం, రాష్ట్రంలో కూడా అనేక దేవాలయాలను అభివృద్ధి చేసుకుంటున్నాయని తెలిపారు. పేదవారి సంక్షేమం కోసం నరేంద్రమోడీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందని, పేదవారి ఇంట్లో టాయిలెట్ల నిర్మాణం నుంచి మొదలు చంద్రయాన్–3 వరకు అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందుతోందన్నారు. త్రిపుల్ తలాక్ రద్దు చేసి దేశంలోని10 కోట్ల ముస్లిం మహిళలకు విముక్తి కల్పించిదన్నారు. హైదరాబాద్ నుంచి 4 వందే భారత్ రైళ్లను కల్పించారని, సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, చర్లపల్లి రైల్వే స్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నాయని, కేంద్రప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి మా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రస్తుతం దేశంలో బిజెపికి 302 స్థానాలు ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. దేశంలో గతంలో ఎన్నడూ లేని మెజారిటీని దేశ ప్రజలు మోడీకి ఇవ్వబోతున్నారని, దేశంలో శాంతి భద్రతలు కాపాడటం కోసం, దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేయడం కోసం ఆయన నాయకత్వంలో నీతివంతమైన ప్రభుత్వం మళ్లీ రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

## కేజ్రీవాల్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)..

ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రాం నివాస్ గోయెల్ స్పందించారు. మనీశ్ సిసోడియాను అరెస్టు చేసినా ఇప్పటివరకు ఏమీ దొరకలేదన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ గొంతు అణచివేసేందుకే.. ఆయనను అరెస్టు చేశారని, గోయెల్ విమర్శించారు.

### కవిత అరెస్ట్ అందుకేనా?

ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇప్పటి వరకు దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జిషీట్లు, సంప్లమెంటరీ చార్జిషీట్లలో కవిత ప్రస్తావన ఉన్నా. నిందితురాలిగా ఎక్కడా చూపలేదు. సాక్షిగా కవిత స్టేట్మెంట్‌ను రికార్డు చేసినా ఈ అంశాన్ని సంప్లమెంటరీ చార్జిషీట్‌లో పొందుపరచలేదు. దాదాపు 36 మందిని విచారించినట్లు చూపినా కవిత పేరును విస్మరించడం అప్పట్లో పెద్ద ఎత్తున అనుమానాలకు తావిచ్చింది. అయితే, ఈడీ విచారణకు పిలిచిన ఏడాది తర్వాత దర్యాప్తు సంస్థలు వరుస పెట్టి కవితకు నోటీసులిచ్చాయి. సీబీఐ నేరస్తురాలి కింద నోటీసులిస్తే, సోదాల పేరుతో వెళ్లిన ఈడీ ఏకంగా ఆమెను అరెస్ట్ చేసింది. అయితే మరునాడు కోర్టు ముందు ప్రవేశపెట్టినా అరెస్ట్ రిపోర్ట్‌లో మాత్రం కవితను ఈడీ కింగ్ పిన్‌గా పేర్కొంది. అంతేకాదు ఏకంగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అగ్రనేతలు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియాతో కవిత భేటీ అయి లిక్కర్ పాలసీ రూపకల్పన, అమలుపై చర్చించారని కీలక ఆరోపణ చేసింది. వీరితో కలిసి కవిత ఒక ఒప్పందం కుదుర్చుకొని, సౌత్ గ్రూప్ సభ్యులతో కలిసి దళారుల ద్వారా ముడుపులు చెల్లించారని తెలిపింది. ఇందుకు వైఎస్సార్ ఎంపీ మాగుంట శ్రీనివాసులు ఇచ్చిన స్టేట్మెంట్‌ను ఆధారంగా చూపింది. దీంతో కవిత అరెస్ట్ కేజ్రీవాల్ టార్గెట్‌గానే జరిగిందన్న వార్తలు వినిపిస్తున్నాయి.

### కేజ్రీవాల్ పాత్రలో కీలకంగా మాగుంట స్టేట్మెంట్

ఢిల్లీలో లిక్కర్ బిజినెస్ చేసేందుకు కవిత ఇప్పటికే సంప్రదించారని, రూ.100 కోట్లు పార్టీకి చెల్లించేందుకు అంగీకరించారని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ 2021 మార్చి 16న ఆయన ఆఫీసులో తనకు తెలిపారని మాగుంట శ్రీనివాసులురెడ్డి వెల్లడించినట్లు ఈడీ కస్టడీ రిపోర్టులో పేర్కొంది. గతేడాది జూలై 14, 17 తేదీలలో ఈడీకి ఇచ్చిన స్టేట్మెంట్లలో ఈ విషయాలను మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారని పేర్కొంది. కవితను కలుసుకోవాల్సిందిగా కేజ్రీవాల్ తనకు సలహా ఇచ్చారని, ఆ తర్వాత 2021 మార్చి 19న కవిత తనకు స్వయంగా ఫోన్ చేసి హైదరాబాద్‌కు రమ్మన్నారని మాగుంట చెప్పినట్లు ఈడీ ప్రస్తావించింది. హైదరాబాద్‌లో తాను ఆమెను కలుసుకున్నప్పుడు తాము చెల్లించాల్సిన రూ.100 కోట్లలో రూ.50 కోట్లు తన సీఏ బుచ్చిబాబుకు ఇవ్వాల్సిందిగా కవిత చెప్పారని మాగుంట వాంగ్మూలాన్ని చూపింది. ఐదు రోజుల ఇన్వెస్టిగేషన్‌లో కేజ్రీవాల్ టార్గెట్‌గానే ఐదు రోజులుగా కస్టడీలో ఉన్న కవితను కేజ్రీవాల్ టార్గెట్‌గానే ప్రశ్నించినట్టు తెలుస్తోంది. రోజు వారీగా ఎక్కువ సమయం ఇంటరాగేషన్ చేయకపోయినా మాగుంట శ్రీనివాస్‌లు స్టేట్మెంట్ ఆధారంగా విచారణ చేస్తున్నట్టు సమాచారం. 'కేజ్రీవాల్‌ను ఎప్పుడైనా కలిశారా? లిక్కర్ పాలసీ సందర్భంలో ముడుపుల అంశంపై చర్చ జరిగిందా? మాగుంట ఇచ్చిన స్టేట్మెంట్‌తో ఏమైనా సంబంధం ఉందా? ఆప్ నేతలతో సౌత్ గ్రూప్‌లోని సభ్యులెవరు చర్చలో పాల్గొనేవారు?' వంటి అంశాలపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఈ విచారణలో కవిత స్టేట్మెంట్ లోని పలు అంశాలను ఈడీ రికార్డ్ చేసింది. వీటి ఆధారంగా కేజ్రీవాల్ అరెస్ట్‌కు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం.

**సేమ్ సీన్ రిపీట్ :** లిక్కర్ స్కాంలో దర్యాప్తు సంస్థలు సోదాల పేరుతో అరెస్ట్‌లు కొనసాగిస్తున్నాయి. ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, ఆప్ ఎంపీ సంజరు సింగ్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఇతర నిందితుల అరెస్ట్‌లో ఇదే రీతిలో వ్యవహరించాయి. ప్రస్తుతం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ విషయంలోనూ ఇదే జరిగింది. ఇక కవిత విషయంలోనూ ఈడీ అధికారులు చాలా ప్లాన్‌గా వ్యవహరించారు.

# ధరణిపై త్వరలో శ్వేతపత్రం

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :** ఐదు ఎకరాల వరకు రైతుబం ధు నగదును ఈ రెండు రోజుల్లో జమ చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. మంత్రి పొంగులేటి విలేకరులతో గురువారం చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో ఏదీ రహస్యం లేదన్నారు. త్వరలోనే ధరణిపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు. ధరణి అక్రమాలను వివరాలతో సహా బయటపెడతామని ఆయన చెప్పారు. ధరణికి సంబంధించి తన వద్ద మరిం త సమాచారం ఉందన్నారు. కోదండ రెడ్డి చె ప్పిన దానికంటే ధరణిలో ఎక్కు వ అక్రమాలు జరిగాయని ఆయన అన్నారు. ధరణిలో ఉపయోగపడే అంశాలను ఉంచుతామని, దాని స్థానంలో భూమాత పోర్టల్ ను తీసుకొస్తామని ఆయన తెలిపారు. ధరణితో పాటు స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖను కూడా ప్రక్షాళన చేస్తామని ఆయన వ్యాఖ్యానించారు. ఈ శాఖలో రెండు సంవత్సరాలు దాటిన అధికారులను మొత్తం బదిలీ చేస్తామన్నారు. మేడిగడ్డ అవినీతిలో బాధ్యులను వదిలిపెట్టబో మని ఆయన హెచ్చరించారు. కాళేశ్వరం ఫలితం ఎవరికీ దక్కిందో అందరికీ తెలిసిందేనన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంబంధించి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో చర్చించి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి ఫోన్లు ట్యాపింగ్ చేయడం లేదన్నారు. మా ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ ఉండదని మంత్రి పొంగులేటి అన్నారు. తాము అధికారం చేపట్టిన రెండు,మూడు రోజుల్లోనే పవర్ షట్‌డౌన్ చేయాలని కొందరు అధికారులు, ప్రతిపక్ష నాయకులు ప్లాన్ చేశారని ఆయన మండిపడ్డారు. దానిని తాము అధిగమించామని, ఆ పరిస్థితుల నుంచి తాము బయట పడ్డామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ ఎంపి సీట్లు గెలవబోతుందన్నారు. తెలంగాణలో 14 ఎంపి సీట్లు ఈజీగా గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీకి ఒకటి రెండు ఎంపి



సీట్లు గెలిస్తే గొప్ప అనుకోవాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూస్తామన్నారు. డిసెంబర్‌లోనే రాబోయే ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు ఉంచాల్సిన బాధ్యత తమపై ఉందని, కానీ, చేయాల్సిన పనులు చేయకుండా ప్రతిపక్ష నాయకులు బాధ్యత విస్మరించి తమపై రాళ్లేయడం తగదన్నారు. జలాశయాల్లో నీరు లేకపోవడం, పంటలు ఎండిపోవడం వంటి ఫొటోలు, వీడియోలు పెట్టి కొన్ని మీడియా సంస్థలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

### పార్టీలోకి ఎవరిని తాము రమ్మని అడగడం లేదు

కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, మాకు ఎంఐఎం మద్దతు తెలపుతుందన్నారు. ఇతర పార్టీల నుంచి తమ పార్టీలోకి రమ్మని తాము ఎవరిని అడగటం లేదని వారే స్వచ్ఛందంగా వస్తున్నారన్నారని ఆయన తెలిపారు. తాము గేట్లు ఎత్తలేదని, ఎత్తితే వరద ఆగదని, తాము చెప్పిందే చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత పాలకుల అవినీతి మీద పోరాడుతూనే దెబ్బతిన్న వ్యవస్థను దారిలో పెడుతున్నామన్నారు. జీతాల చెల్లింపుల్లో కొంత ఆలస్యం అయిన మాట వాస్తవమేనని, ఆ దిశగా పరిష్కారం కోసం పనిచేస్తున్నామన్నారు. తాను బిజెపితో టచ్‌లో ఉన్నానని అనడం కరెక్ట్ కాదన్నారు. బిజెపిలో ఎవ్వరితో తాను టచ్‌లోకి వెళ్లలేదుదని, అదంతా ప్రచారమని ఆయన తెలిపారు. ప్రధానిని కలిస్తే పొల్యూట్ అయినట్టు కాదన్నారు. కాచిన చెట్టుకే రాళ్ల దెబ్బలు అని తనను ట్రోల్ చేస్తున్నారన్నారు.

# ప్రచారానికి నిధుల్లేవ్

(మొదటి పేజీ తరువాయి)..

ఖాతాలన్నిటినీ స్తంభింపచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రచారాన్ని చేపట్టలేపోతున్నాము. ఎన్నికల్లో పోటీ చేసే మా సామర్థ్యాన్ని దెబ్బతీశారు అని రాహుల్ తెలిపారు. పత్రికలకు ప్రకటనలు ఇవ్వలేకపోతున్నామ న్నారు. విమాన ప్రయా ణాల సంగతేమోగానీ కనీసం రైలు టికెట్లు కొనుక్కోవడానికి కూడా డబ్బులు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశా రు. ఆదాయం పన్ను రిటర్న్ వివాదం కారణంగా తమ పార్టీకి చెందిన బ్యాంకు ఖాతాలన్నిటినీ స్తంభింపచేశారని ఆయన తెలిపారు. ఎన్నికలలో అన్ని పార్టీలకు సమా న అవకాశాలు ఇచ్చేందుకు వీలు కల్పిస్తూ వెంటనే తమ బ్యాంకు ఖాతాలను తిరిగి తమకు అందుబాటులోకి తేవాలని ఖర్గే కోరారు. ఇది కాంగ్రెస్ ఖాతాలను స్తంభింపచేయడం మా త్రమే కాదని, ఇది భారతీయ ప్రజాస్వామ్యాన్ని స్తంభింప చేయడమేనని రాహుల్ గాంధీ అభివర్ణించారు. భారత్‌లో నేడు ప్రజాస్వామ్యం లేదు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమని భారత్‌ను చెప్పుకోవడం పూర్తి అసత్యం. మా బ్యాంకు ఖాతాలను స్తంభింపచేయడం కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తీసుకున్న క్రిమినల్ చర్య. ఇది ప్రధాని, హోం మంత్రి పాల్పడిన క్రిమినల్ చర్య అంటూ రాహుల్ మండిపడ్డారు. తమకు దేశంలో 20శాతం ఓటర్ల మద్దతు ఉందని, అలాంటి పరిస్థితుల్లో రెండు రూపాయలు కూడా చెల్లించలేకపోతున్నామన్నారు. ప్రజాస్వామిక సూత్రాలను కాపాడాల్సిన వ్యవస్థలున్నాయని, కాని ఏమీ జరగడం లేదని రాహుల్ అన్నారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినా స్పందన లేదని రాహుల్ పేర్కొన్నారు.

### పథకం ప్రకారమే మోడీ కుట్ర : సోనియా

కాంగ్రెస్ ఖాతాల నుంచి డబ్బును బలవంతంగా తరలించుకుపోతున్నారని సోనియా గాంధీ ఆరోపించారు. కాంగ్రెస్‌ను ఆర్థికంగా చావుదెబ్బ కొట్టడానికి ప్రధాని నరేంద్ర మోడీ ఒక పథకం ప్రకారం ఇదంతా చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఒక పక్క ఎన్నికల బాండ్ల వివాదం, మరో పక్క ప్రధాన ప్రతిపక్షం ఆర్థిక మూలాలను దెబ్బతీస్తున్నారని ఆమె చెప్పారు. ఇన్ని ప్రతికూల పరిస్థితులలోను తాము తమ ఎన్నికల ప్రచారాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి కృషి



చేస్తున్నామని సోనిగా గాంధీ తెలిపారు. ఇది చాలా తీవ్రమైన అంశమని, దీని ప్రభావం కాంగ్రెస్‌పైనే కాక భారతదేశ ప్రజాస్వామ్యంపైన పడుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

### ఖాతాలు అన్‌ఫ్రీజ్ చేయండి : ఖర్గే

స్వేచ్ఛాయుత ఎన్నికలు జరగాలని కోరుకుంటే తమ పార్టీ బ్యాంకు ఖాతాలను తమకు అందుబాటులోకి తెచ్చి ఎన్నికలలో అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని ఖర్గే పిలుపునిచ్చారు. ఎన్నికల బాండ్ల ద్వారా వేలాది కోట్ల రూపాయలను సమకూర్చుకున్న అధికార బిజెపి ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపచేసి ఎన్నికలలో తమకు అవాంతరాలను కల్పిస్తోందని ఖర్గే ఆరోపించారు. అధికారంలో ఉన్న వారికి ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని రాజ్యాంగ సంస్థలపై నియంత్రణ ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్న పార్టీకి వనరులపై గుత్తాధిపత్యం ఉండకూడదని ఆయన చెప్పారు.

# హెూలీలోగా అభ్యర్థుల ప్రకటన


(మొదటి పేజీ తరువాయి)..

ఆయన చెప్పారు. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసునుకున్నామని అన్నారు. మెట్రో, ఎంఎంటిఎస్ రావాలన్నా జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్య తీరాలన్నా కాంగ్రెస్‌ను గెలిపించు కోవాలని ఆయన తెలిపారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీచినా మల్కాజిగిరిలో పార్లమెంట్ పరిధిలో మాత్రం ఆశించిన ఫలితాలు రాలేదని గుర్తుచేశారు.

### కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలవాలి

పార్లమెంట్‌తో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలవాలని ఆయన సూచించారు. నేడు సాయంత్రం కంటోన్మెంట్ కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవాలని సిఎం సూచించారు. ప్రతిరోజు ఉదయం 7 గంటలకే నాయకులు బస్తీ బాట పట్టాలని ఆయన ఆదేశించారు. కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాది అని ఆయన హామీ ఇచ్చారు. మనకు బలమైన నాయకత్వం ఉందని, సమన్వయంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఏడు అసెంబ్లీ నియోజక వర్గానికి పోటీ చేసిన అభ్యర్థులు ఒక ఐదుగురు సభ్యులతో కమిటీ వేసుకోవాలని ఆయన సూచించారు.

### రాష్ట్రమంతా మల్కాజిగిరి క్యాంపెయిన్ మోడల్



మల్కాజిగిరిలో అనుసరించే క్యాంపెయిన్ మోడల్ రాష్ట్రమంతటా అనుసరించేలా నిర్వహించాలని నాయకులకు సిఎం సూచించారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నిక అభ్యర్థిది కాదని, ముఖ్యమంత్రిది అని అందువల్ల ప్రణాళికబద్ధంగా ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్ గిరి సిట్టింగ్ సీటును ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాలని సిఎం పిలుపునిచ్చారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066